# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP

విశ్వంవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 308 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 27 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-


## ఏపీ లాంటి స్టేట్ ఉంటే మోడీ అయిదేళ్ళూ ప్రధానే !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో ఎక్కడా లేని రాజకీయం ఏపీలో ఉంది. ఇక్కడ రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా భావించడంలేదు. శత్రువులుగా ఒకరిని ఒకరు చూసుకుంటున్నాయి. దాంతో అవతల పక్షాన్ని అణచాలని ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇది కాస్తా కేంద్రంలోని బీజేపీకి బాగా ఉపయోగపడుతోంది. కెంద్రం సాయంలో ఏపీలో ప్రత్యర్థిని పూర్తిగా దెబ్బ తీయాలని అధికారంలో ఉన్న పార్టీ భావిస్తే ఆ పరిస్థితి లేకుండా చేసుకోవడానికి ప్రత్యర్థి పక్షం కూడా కేంద్రంలో బీజేపీకి జై కొడుతోంది. 2014 నుంచి ఇదే కథ సాగుతోంది. ఉమ్మడి ఏపీలో ఈ విధంగా లేదు. ప్రతిపక్షాలు అంటే వారి రాజకీయ విధానం వేరుగా ఉండేది. కానీ గత పదేళ్ళుగా చూస్తే టీడీపీ మిగతా 2లో..

## లిక్కర్ కేసు.. జైల్లోనే సీఎం అరెస్టు.. కష్టాలు కంటిన్యూ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇప్పటికే అరెస్టయి మూడు నెలలు దాటింది. బెయిల్ వచ్చినా అది ఎన్నికల కోసమే.. కింది కోర్టులో మళ్లీ బెయిల్ మంజూరైనా పై కోర్టు స్టే విధించింది. ఇంతలోనే మరో దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగి జైల్లోనే అరెస్టు చేసింది. ఈ లెక్కన చూస్తుంటే ఆ సీఎం కష్టాలు కంటిన్యూ అవుతున్నట్లు కనిపిస్తోంది. మద్యం విధానం కేసులో బుధవారం కీలక పరిణామం జరిగేలా కనిపిస్తోంది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణకు రానుండడమే దీనికి కారణం. అయితే, దీనికిముందే మరో కీలక పరిణామం జరిగింది. తిహాడ్ జైల్లో ఉన్న ఆయన్ను అక్కడే మంగళవారం సీబీఐ అరెస్టు చేసింది. సోమవారం జైల్లోనే కేజ్రీ స్టేట్‌మెంట్ రికార్డు చేసింది. కేజ్రీని మిగతా 2లో..

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు
# ముందునుయ్యి.. వెనుకగొయ్యి..



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వీటిలో ప్రధానంగా పింఛను పెంపుదలను వచ్చే నెల 1 నుంచి అమలు చేయాలి. వలంటీర్లను కొనసాగించాలి. వారికి వేతనంగా రూ.10వేలు ఇవ్వాలి. వీటికి మించి.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి. అంతేకాదు.. ప్రతి 18 ఏళ్లు నిండిన మహిళకు రూ.1500 చొప్పున నెల నెలా ఇవ్వాలి. వీటిలో ఏఒక్కటైనా వచ్చే ఆరు మాసాల లోపు ఇవ్వకపోతే.. ఇబ్బంది తప్పదు. ప్రతిపక్షాలకు చాన్స్ ఇచ్చినట్టే! పోనీ.. వీటిని ఇద్దామని అనుకుంటే.. ఖజానాలో సొమ్ములేదు. గత ప్రభుత్వం కేవలం 5 వేల కోట్లు మాత్రమే వదిలి వెళ్లింది. ఇది ఏమూలకూ చాలదు. మరి ఇప్పుడు ఏం చేయాలి. నిజానికి ఇప్పటికే ప్రకటించిన పింఛను పెంపు, జీతాలను 1నే ఇవ్వడం, రిటైర్డ్ ఉద్యోగు లకు కూడా పింఛన్లు 1నే ఇవ్వడం వంటివాటికి కనీసంలో కనీసం 12 వేల కోట్లు కావాలని లెక్క తేలింది. దీంతో ఈ సొమ్ము కోసం.. చంద్ర బాబు ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇక్కడే అసలు సమస్య తెరమీదికి వచ్చి ంది. ఇప్పటికిప్పుడు హామీలు అమలు చేసేం దుకు సొమ్ములు కావాలి. ఈ సొమ్ములు తేవాల ంటే.. అప్పులు చేయాలి. అయితే.. గతంలో జగన్ అప్పులుచేసినప్పుడు.. చంద్రబాబు పదే పదే విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని చెప్పారు. శ్రీలంక చేస్తున్నారని కూడా అన్నారు. దీంతో ఇప్పుడు అధికార మిగతా 2లో..

## పవన్‌కే అధికారులు షాక్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరసబెట్టి తన శాఖల మీద సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ మీద రివ్యూ చేపట్టారు. ఈ రివ్యూ సాగుతూండగా అధికారులను పవన్ నిధులు ఎన్ని ఉన్నాయని అడిగారు. దానికి మిగతా 2లో..

## అయ్యన్న అడుగులు
## ఆదర్శమవుతాయా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**


అయ్యన్నపాత్రుడు. ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా నూతనంగా ఎంపిక య్యారు. అయితే.. గత సభకు ఇప్పుడున్న సభకు చాలా తేడా వుంది. 2014లో బలమైన ప్రతిపక్షం, బలమైన అధికార పక్షం రెండూ ఉన్నాయి. 2019కి వచ్చేసరికి బలమైన అధికార పక్షం.. ఒకింత బొటాబొటి సంఖ్యతో ప్రధాన ప్రతిపక్షం హోదా దక్కించుకున్న టీడీపీ మాత్రమే ఉంది. ఇక, ఇప్పుడు అసలు ప్రతిపక్ష హోదా లేని వైసీపీ 11 స్థానాలతో సరిపుచ్చు కుంది. దీంతో ఇప్పుడు ఇదే విషయంపై రాష్ట్రంలో రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. మాకు హోదా ఇస్తేతప్ప.. సభకు వచ్చేది లేదన్నట్టుగా.. రూల్స్ కూడా తమకు అనుకూలంగా ఉన్నాయ న్నట్టుగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ లేఖ సంధించారు. ఇక, ప్రజలే మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వ నందున మేం మాత్రం ఎందుకివ్వాలని అధికార పక్షం ఎదురు ప్రశ్నించింది. మొత్తానికి సభలో ప్రతిపక్ష హోదా వ్యవహారం.. ప్రతిపక్ష నాయకుల వ్యవహారం కూడా.. సరకందాయంగా మారింది. ఇక, ఇప్పుడు ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత స్పీకర్‌గా ఉన్న అయ్యన్నపైనే ఉంటుంది. పిల్లలు-పిల్లలు కొట్టుకుంటుంటే.. తల్లి సర్దిచెప్పినట్టుగా సభపై సర్వాధికారాలు దఖలు పరుచుకున్న సభాపతిగా అయ్యన్న విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయం ఇదే. సభ అనేది నాయకులు, రాజకీయాల పక్షం కాదు. ప్రజల పక్షం అని గతంలో మిగతా 2లో..

## ఓటర్లపై తీవ్ర అంబటి అక్కసు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి.. సంబరాల అంబటి రాంబాబు.. ఓటర్లపై అక్కసు ప్రదర్శించారు. ఓట ర్లను తిట్టి పోశారు. సత్తెనపల్లి ఓటర్లు కంటే సుకన్యనే బెటర్ అంటూ వ్యాఖ్యానించారు. ఇచ్చిన డబ్బులకు సంజన న్యాయం చేసిందని.. డబ్బులు తీసుకుని సత్తెనపల్లి ఓటర్లు ఓటేయలేదని వ్యాఖ్యా నించారు. నిజానికి ఎన్నికల్లో ఓడిపోయినా.. ప్రజా తీర్పును ఎవరైనా గౌరవిస్తారు. గెలిస్తే.. ఒకలా.. ఓడితే మరోలా ఏ నాయకుడు కూడా వ్యాఖ్యానించరు. కానీ, రాంబాబు ఆ హద్దును కూడా దాటేశారు. ఇటీవల మిగతా 2లో..

## పిల్లిమొగ్గలేసినా పిన్నెల్లికి తప్పదుగా !



పాల్వాయి గేటు దగ్గర ఈవీఎం ధ్వంసంతో సహా పలు కేసుల్లో గతంలో ముందస్తు బెయిల్ పొడిగిస్తూ ఇచ్చిన తీర్పును కోర్టు డిస్మిస్ చేసింది. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. ముందస్తు బెయిల్ పిటీషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేసి నరసరావుపేట ఎస్పీ ఆఫీసుకు తరలించారు. పిన్నెల్లిపై ఈవీఎం ధ్వంసం కేసు, ఎన్నికల సమయంలో అల్లర్లు, తదితర కేసులు ఉన్నాయి. పాల్వాయి గేటు దగ్గర ఈవీఎం ధ్వంసంతో సహా పలు కేసుల్లో గతంలో ముందస్తు బెయిల్ పొడిగిస్తూ ఇచ్చిన తీర్పును కోర్టు డిస్మిస్ మిగతా 2లో..


## చంద్రబాబు, పవన్‌లపై
## ఇదే పెద్ద బాధ్యత!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు టీడీపీ, జనసేన మద్దతే కీలకమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రాన్ని ఒప్పించి ప్రత్యేక హోదా సాధించాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే వైసీపీ నేతలు ఈ డిమాండ్ ను వినిపిస్తుండగా తాజాగా ప్రజాశాంతి పార్టీ కేఏ పాల్ కూడా ఈ జాబితాలో చేరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై పెద్ద బాధ్యత ఉందని.. వీరిద్దరూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావాలని కేఏ పాల్ కోరారు. ప్రత్యేక హోదాతో పోలిస్తే మిగతావన్నీ చాలా చిన్న విషయాలని మిగతా 2లో..

## ఏపీలో ఎమ్మెల్సీ పోరు !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలిలో వైసీపీ నాయకుడు, మోషేన్ రాజు చైర్మన్‌గా ఉండడంతో అనర్హత వేటు వేయడం.. ఈజీ అయిపోయింది. ఏపీలో మరో ఎన్నికల పోరుకు రంగం రెడీ అయింది. కొన్నాళ్ల కిందట వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న ఇద్దరిపై శాసన మండలి చైర్మన్ అనర్హత వేటు వేయడంతో ఇప్పుడు ఆయా స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. వైసీపీ శాసన మండలి సభ్యులుగా ఉన్న మహమ్మద్ ఇక్బాల్, సి. రామచంద్రయ్యలు.. ఎన్నికలకు ముందు పార్టీ మారిన విషయం తెలిసిందే. వారు అప్పట్లోనే టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ వారిపై అనర్హత వేటు చేసింది. దీంతో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యారు. మండలిలో వైసీపీ నాయకుడు, మోషేన్ రాజు చైర్మన్‌గా ఉండడంతో అనర్హత వేటు వేయడం.. ఈజీ



అయిపోయింది. ఇక, ఇప్పుడు వీటికి ఉప ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇప్పటికే రెండు మాసాలకు పైగా అయిపోయింది. దీంతో ఎన్నిక లసంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే.. ఈ రెండు స్థానాలు కూడా.. టీడీపీ కూటమికే దక్కనున్నాయని అనడంలో సందేహం లేదు. ఎందుకంటే.. ఈ రెండు మండలి స్థానాలు కూడా.. ఎమ్మెల్యే కోటా స్థానాలు. అంటే.. సభలో ఉన్న ఎమ్మెల్యేలు ఓటేయడం ద్వారా వీరిని ఎన్నుకోనున్నారు. గతంలో వైసీపీకి 151 మంది ఎమ్మెల్యే బలం ఉండడంతో ఎన్నిక ఈజీ అయినట్టే.. ఇప్పుడు కూటమికి 164 మంది సభ్యులు ఉండడంతో మరింత ఈజీగా కానుంది. ఇదిలావుంటే.. ఎవరిని ఈ రెండు పదవులకు ఎంపిక చేస్తారనేది ఆసక్తిగా మారింది. ఒకటి.. పిఠాపురం టికెట్‌ను వదులుకుని మరీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను మిగతా 2లో..



## వరల్డ్ రికార్డు.. ఓవర్‌లో 43 రన్స్.. కొట్టించుకున్నది అంతర్జాతీయ బౌలర్

**విశ్వంవాయిస్ న్యూస్ :** ఓవర్ లో ఆరుకు ఆరు బంతులు సిక్స్ లుగా వెళ్తేనే 36 పరుగులు వస్తాయి.. కాస్త అటుఇటు అయితే రెండు, మూడు పరుగులు అదనంగా వస్తాయి. కానీ, ఒకే ఓవర్‌లో 43 పరుగులు ఇచ్చాడో పేసర్. అతడేమీ సాదాసీదా బౌలర్ కాదు.. అంతర్జాతీయ అనుభవం ఉన్నవాడు. అంతేకాదు.. ఇంగ్లండ్ వంటి పెద్ద టెస్టు జట్టుకు ప్రధాన పేసర్ కూడా. ప్రస్తుతం జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో అమెరికా పిచ్ లపై వంద పరుగులు కూడా చేయడం కష్టమైంది. కానీ, ఇంగ్లండ్ కౌంటీలో ఓ బ్యాట్స్ మన్ ఏకంగా ఒకే ఓవర్ లో 43 రన్స్ కొట్టాడు. ఇది ప్రపంచ రికార్డు కూడా. లీసెస్టర్ షైర్, సస్సెక్స్ మధ్య బుధవారం మ్యాచ్ జరిగింది. ఇందులో లీసెస్టర్ తరపున 8వ నంబరు బ్యాటర్ గా వచ్చాడు లూయిస్ కింబర్. ససెక్స్ బౌలర్ ఓలీ రాబిన్సన్ 59వ ఓవర్ వేశాడు. అంతే.. కింబర్ సిక్స్ లతో చెలరేగాడు. ఓలీ బంతిపై పట్టు కోల్పోయాడు. మూడు నోబాల్స్ వేశాడు. కింబర్ మొత్తం రెండు సిక్స్ లు, 6 ఫోర్లు కొట్టాడు. కాగా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు దేశవాళీ ఛాంపియన్ షిప్ లో నోబాల్ కు రెండు పరుగులు అదనంగా ఇస్తారు. దీంతో ఓవర్ లో మొత్తం 43 పరుగులు ఒకే ఓవర్ లో వచ్చాయి. కాగా.. కింబర్ వరుసగా 6, 6,4,6,4,6(అవ),4,6,1 చేశాడు. కౌంటీ ఛాంపియన్ షిప్ 134 ఏళ్ల చరిత్రలో ఒకే ఓవర్ లో ఇన్ని పరుగులు కొట్టడం ఓ రికార్డు. ఇది ప్రపంచ రికార్డు కూడా. **భారత్ లో చివరి టెస్టు :** కుడిచేతివాటం పేసర్ అయిన 30 ఏళ్ల ఓలీ రాబిన్సన్ ఇప్పటివరకు ఇంగ్లండ్ కు 20 టెస్టులాడి 76 వికెట్లు తీశాడు. ఇటీవల భారత్ లో పర్యటించిన ఇంగ్లండ్ జట్టులో సభ్యుడు కూడా. చివరగా రాంచీలో ఫిబ్రవరి 23 నుంచి జరిగిన టెస్టులో ఆడాడు. తొలి ఇన్నింగ్స్ లో అర్థ సెంచరీ చేశాడు. అయితే, ప్రధానంగా పేసర్ అయినప్పటికీ వికెట్లేమీ పడగొట్టలేకపోయాడు. ఇక రాబిన్సన్ ను ఒకే ఓవర్ లో 43 పరుగులు బాదేసిన బ్యాటర్ కింబర్ ఓ అనామకుడు. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ లో అతడు 127 బంతుల్లో 243 పరుగులు చేశాడు. 20 ఫోర్లు, 21 సిక్స్ లు కొట్టాడు.

(మొదటిపేజీ తరువాయి)

## మోడీ అయిదేళ్ళూ ప్రధానే !

వైసీపీ ఢిల్లీలో దోస్తీ ఏపీలో కుస్తీ అన్నట్లుగా సాగుతున్నాయి. దీని వల్ల ఏపీకి మేలు జరగకపోగా బీజేపీ ఈ రెండు పార్టీలను తన రాజకీయ అవసరాలకు ఎంచక్కా వాడుకుంటోంది. కేంద్రంలో బీజేపీకి లోక్ సభలో తెలుగుదేశంతో అవసరం ఉంది. ఆ పార్టీకి 16 మంది ఎంపీలు ఉన్నారు దాంతో ఎన్డీయేలోకి చేర్చుకుంది. మూడు పార్టీలు కలసి పోటీ చేసి తాజా ఎన్నికల్లో గెలిచాయి. అలా కేంద్ర మంత్రివర్గంలో టీడీపీ చేరింది. ఏపీ మంత్రివర్గంలో బీజేపీ చేరింది. ఇది ఒక రాజకీయ విధానం. దీనిని తప్పు పట్టాల్సింది లేదు. మరి ఏపీలో టీడీపీ బీజేపీతో పోటీ పడి చిత్తుగా ఓటమి పాలు అయిన వైసీపీ రాజకీయ విధానం ఎలా ఉండాలి. ఈ పార్టీలకు పూర్తి భిన్నంగా ఉండాలి. బీజేపీ ఉన్న ఎన్డీయే ప్రభుత్వానికి వారు దూరంగా ఉండాలి. కానీ స్పీకర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ద్వారా ఎన్డీయేకు బయట నుంచి మిత్రుడిగా వైసీపీ మారిపోయింది. దానికి కారణం వైసీపీ సొంత అవసరాలు తప్ప ఏపీ ప్రయోజనాలు ఏమీ కావు అని అంటున్నారు. ఒక వేళ ఏపీ ప్రయోజనాలు ఉండి ఉంటే ప్రత్యేక హోదా మీద కండిషన్ పెట్టాలి. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రైవేటీకరణను ఆపు చేయించాలి. విభజన హామీలను తీర్చాలని కోరాలి. అసలు ఈ ఆయాసం అంతా ఎందుకు కూటమి కట్టిన పార్టీలు అవన్నీ చూసుకుంటాయి. తనకు ప్రత్యర్థిగా ఎదురు నిలిచి తనను ఓడించిన పార్టీకి మద్దతు ఇవ్వడం దేశ రాజకీయాల్లో ఎక్కడైనా చూశారా అని అంతా అంటున్నారు. అది ఏపీ విషయంలోనే జరిగింది అని అంటున్నారు. అది కొత్త ఏమీ కాదు, 2014 నుంచి 2019 దాకా కూడా ఇలాగే వైసీపీ మద్దతు ఇచ్చింది. ఆనాడూ బీజేపీ టీడీపీ కలసి వైసీపీని ఓడించాయి. అయినా ఓకే అనుకుని మద్దతుగా నిలిచింది. ఇక 2019 నుంచి 2024 దాకా తెలుగుదేశం పార్టీ కూడా బీజేపీకి మద్దతు ఇస్తూ వచ్చింది. రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వడమే కాదు కీలకమైన బిల్లులలోనూ మద్దతు ఇస్తూ వచ్చింది. ఆనాడు ఏపీలో టీడీపీని టార్గెట్ చేసి మరీ బీజేపీ ఓడించినా టీడీపీ అదే బీజేపీకి మద్దతుగా నిలిచింది. ఈ వింత రాజకీయం మూలంగానే ఏపీ ప్రయోజనాలు పూర్తిగా పక్కకు పోతున్నాయని అంటున్నారు ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి వైసీపీకి ఏమి అవకాశాలు ఉంటాయని కూడా అంటున్నారు. అయినా సరే గతంలో చంద్రబాబు అనుసరించిన విధానమే ఇపుడు జగన్ అనుసరిస్తారు. ప్రత్యేక హోదా జగన్ అడగలేదు, స్టీల్ ప్లాంట్ జగన్ ప్రైవేట్ పరం చేస్తున్నారు అని బాబు ఆరోపించేవారు. ఈ విషయాలు కేంద్ర పరిధిలో అని తెలిసినా ఆయన బీజేపీని పల్లెత్తు మాట అనేవారు కాదు. ఇపుడు జగన్ అదే చేస్తారు. ప్రత్యేక హోదా విషయంలో మళ్లీ ఆయన గొంతు విప్పుతారు. అలాగే స్టీల్ ప్లాంట్ విషయంలో తప్పు టీడీపీదే అంటారు. ఇలా రెండు పార్టీ ఏపీ గల్లీలో రాజకీయ రచ్చ చేసుకుంటాయి కానీ బీజేపీని పల్లెత్తు మాట అనవు. అదే కేంద్రంలోని బీజేపీ పెద్దలకు కూడా కావాల్సింది. వైసీపీ అవసరం రాజ్యసభలో బీజేపీకి ఉంది అక్కడ ఆ పార్టీకి 11 మంది ఎంపీలు ఉన్నారు. ఎన్డీయేకు పూర్తి బలం లేదు. దాంతో జగన్ ని అలా చేరదీస్తున్నారు అని అంటున్నారు. ఇలా జగన్ తో ఉంటూ బాబుకు అలా బాబుని ఎన్డీయేలో చేర్చుకుని జగన్ కి చెక్ పెడుతూ బీజేపీ కేంద్ర పెద్దలు తమ రాజకీయాన్ని బాగా కొనసాగిస్తున్నారు అని అంటున్నారు. ఎన్డీయేకు లోక్ సభలో 293 మంది ఎంపీల మద్దతు ఉంది, వైసీపీ మద్దతుతో అది 297కి పెరిగింది. ఇపుడు ఇందులో నుంచి టీడీపీ 16 మందిని మైనస్ చేసినా ఎన్డీయే బలం 281 అవుతుంది. అంటే టీడీపీ ఏమీ అనకుండా ఇలా బయట మద్దతు అన్న మాట. అలాగే వైసీపీని చెక్ పెట్టేందుకు ఎటూ ఏపీలో ఎన్డీయే సర్కార్ ఉంటుంది. ఇలా రెండు పార్టీలను చక్కగా బ్యాలెన్స్ చేస్తూ పోతున్న బీజేపీ ఆ పార్టీ అధినేత మోడీ అయిదేళ్ళూ అధికారంలో ఉంటారు అనడానికి ఎలాంటి సందేహాలూ లేవనే అంటున్నారు. ఎనీ డౌట్స్.

## కష్టాలు కంటిన్యూ

సీబీఐ బుధవారం ట్రయల్ కోర్టులో ప్రవేశపెట్టనుంది. బెయిల్ వస్తుందనగా?: వాస్తవానికి మద్యం కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్ కోర్టు గత గురువారం తీర్పునిచ్చింది. ట్రయల్ కోర్టు తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపిస్తూ ఈడీ... ఢిల్లీ హైకోర్టుకు వెళ్లింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై శుక్రవారం హై కోర్టు మధ్యంతర స్టే విధించింది. దీన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు నిర్ణయం వెలువడ్డాకే తమ తీర్పు ఉంటుందని.. వేచి ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం సూచించింది. దీనిపై బుధవారం విచారణ చేపడతామని తెలిపింది. ఈ క్రమంలో సుప్రీం నుంచి బెయిల్ వస్తుందని ఆప్ వర్గాలు భావించాయి. కానీ, ఇంతలో కేజ్రీని సీబీఐ అరెస్టు చేసింది. బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం సుప్రీంకోర్టు ఏం తీర్పు వెలువరించనుంది అనేది తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

## ముందునుయ్యి.. వెనుకగొయ్యి..

పీఠం దక్కించుకున్న వెంటనే అప్పులు చేస్తే.. చంద్రబాబు కూడా.. అప్పులు చేశారన్న బ్యాడ్ నేమ్ రావడం ఖాయం. ఈ విషయంలో వెనక్కి తగ్గితే.. పథకాలు నిలిచిపోతాయి. ఈ పరిణామం నుంచి బయటపడడం చంద్రబాబుకు సంకటంగా మారింది. అందుకే.. ఇతర పథకాలను ప్రస్తుతానికి నిలిపివేసినా.. వచ్చే 1న వేతనాలు, సామాజిక భద్రతా పింఛన్లను అయినా.. పంపిణీ చేయాల ని భావిస్తున్నారు. దీంతో అప్పులు చేయాల్సివస్తోంది. ఈ విషయాన్ని ఆయన దాచలేక.. అలాగని బహిరంగంగా చెప్పలేక.. ముందుకు వెళ్తే.. గొయ్యి..వెనక్కి వస్తే నుయ్యి అన్నచందంగా చంద్రబాబు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మరి దీనిని ప్రతిపక్షాలు యాగీ చేస్తాయా? అలా చేస్తే.. అధికార పక్షం ఎలా రెస్పాన్స్ ఇస్తుంది అనేది చూడాలి.

అమరావతి కోసం అతివలు కదిలిన వేళ! : 'ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యం ప్రజలు గుర్తించారు. గత పాలకులు దీనిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేసినా.. ప్రజలే కాపాడుకున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాజాగా అమరావతి రాజధాని నిర్మాణం కోసం.. చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీ విరాళం చంద్రబాబు అందించారు. మొత్తం రూ.4.5 కోట్ల విరాళం అందజేశారు. కుప్పం బహిరంగ సభలో సంబంధిత చెక్కును మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల ఉదారతను చంద్రబాబు అభినందించారు. అదే సభలో మెప్మా మున్సిపాలిటీ ప్రాజెక్టు తరపున మరో రూ.కోటి విరాళంగా ఇచ్చారు. ఆది నుంచి అతివలే! అమరావతి నిర్మాణం సాకారం కావడంలో అతివలదే కీలక పాత్ర ఉంది. చంద్రబాబు హయాంలో ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడు నిధుల కోసం అనేక మంది మహిళలు ఒంటి మీద ఉన్న బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. మరికొందరు మహిళలు.. తమకు పసుపుకుంకాల కింద ఇచ్చిన ఆస్తిని కూడా అమ్మేసి ఆ సొమ్మును రాజధానికోసం ప్రత్యేకంగా తెరిచిన ఖాతాల్లో వేశారు. అమెరికా నుంచి ఆస్ట్రేలియాల నుంచి కూడా వచ్చిన మహిళలు.. అప్పట్లో రాజదాని కోసం.. తమ ఒక నెల వేతనాన్ని అందించిన విషయం గుర్తుండే ఉంటుంది. కేవలం విరాళం ఇవ్వడమే కాదు.. రాజధాని అమరావతిని గుర్తించకుండా.. మూడు రాజధానులు అంటూ.. వైసీపీ సర్కారు చేసిన మూడు ముక్కలాటపైనా అతివలే అలుపెరుగని పోరాటం చేశారు. రైతు కూలీలు, మహిళా రైతులు కూడా.. అమరావతి సాధన కోసం ఉద్యమించారు. రోజుల పాటు పాదయాత్ర చేశారు. పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్నారు. బెజవాడ దుర్గమ్మకు మొక్కుకున్నారు. తిరుమల శ్రీవారికి దణ్ణాలు పెట్టుకున్నారు. ఆ నాడు అమరావతి కదుతున్నామంటే.. కదిలిన మహిళలే .. అమరావతిని కూలుస్తున్నామని ప్రకటించగానే.. ఉగ్ర రూపం దాల్చి వైసీపీని ఇంటికి పంపించారు. ఇక, ఇప్పుడు ఆ మహిళలే ఒక్కొక్క చేయి వేసి.. రాజధాని నిర్మాణానికి ముందుకు రావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. అమరావతి నిర్మాణం.. కల సాకారం వెనుక.. అతివల పాత్ర అనిర్వచనీయం అనడంలో సందేహం లేదు.

## పవన్‌కే అధికారులు షాక్ !

వారు ఇచ్చిన సమాధానం తో పవన్ షాక్ తిన్నారు. జస్ట్ ఏడు కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయని అధికారులు చెప్పడంతో పవన్ సీరియస్ అయ్యారు. ఆయనకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చూపిస్తూ ఈ విధంగా అధికారులు చెప్పడంతో పవన్ అసలు నిధులు అన్నీ ఏమయ్యాయని నిలదీశారు. కేంద్రం నుంచి ఏకంగా గడచిన అయిదేళ్ళలో 1066 కోట్ల రూపాయలు విడుదల చేసింది కదా వాటి సంగతి ఏమైంది అని పవన్ ప్రశ్నించారు. ఇక 2021లో 2092 కోట్ల రూపాయల మేర నిధులు ఉంటే అవన్నీ ఏమయ్యాయని పవన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత భారీ ఎత్తున నిధుల మళ్ళింపు ఎలా జరిగింది అన్నది డిప్యూటీ సీఎం కే అర్థం కాని పరిస్థితి అని అంటున్నారు. అసలు కార్పొరేషన్ నిధులు ఎటు మళ్ళించారు అని ఆయన అధికారులను గట్టిగానే ప్రశ్నించారని భోగట్టా. అంతే కాదు నిధుల మళ్ళింపు మీద సమగ్రమైన నివేదికను తయారు చేసి ఇవ్వాలని అక్కడికక్కడ పవన్ అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉంటే ఈ ఏడు వేల కోట్లు దేనికి పనిని వస్తాయి అంటే అయిదు నెలల పాటు ఉద్యోగుల జీతాలకు అని అంటున్నారు. అందువల్ల వాటిని ముట్టుకోవడానికి లేదు. మరి ఇంతటి కార్పొరేషన్ ద్వారా ఏ విధంగా పనులు చేయించుకోవాలి ఏ విధంగా ముందుకు సాగాలి అన్నది మాత్రం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయిన పవన్ కి అర్థం కావడం లేదు అని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు పూర్తిగా దారి మళ్ళాయని ఈ రివ్యూలో పవన్ గ్రహించారు అని అంటున్నారు. మరి దాని మీద నివేదిక వచ్చాక సీరియస్ యాక్షన్ వైపు గానే పవన్ ఉన్నరని అంటున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్ ధర్మాగ్రహానికి గురి అయ్యేది ఎవరు అన్నదే ఇక్కడ చర్చ.

## ఆదర్శమవుతాయా ?

స్పీకర్‌గా పనిచేసిన అయ్యదేవర కాళేశ్వరరావు చెప్పినట్టు.. ఇప్పుడు ఇదే సూత్రాన్నిఅయ్యన్న పాటించాల్సి ఉంటుంది. అలా పాటించినప్పుడే.. సుదీర్ఘ 45 ఏళ్ల రాజకీయ అనుభవానికి ఆయన నిలువెత్తు గొడుగు పట్టినట్టు అవుతుంది. ఇగోలు, రాజకీయ దుగ్ధలను పక్కన పెట్టి.. అధికార, ప్రతిపక్షాలను కలుపుకొని పోవాల్సిన బాధ్యత పెద్దాయన గా అయ్యన్నపైనే ఉంది. ఇప్పుడు అయ్యన్నపాత్రుడు ఒక నియోజకవర్గానికి నాయకుడు, ఒక పార్టీకి నేత కాదు. ఒక రాష్ట్రానికి దేవాలయం వంటి అసెంబ్లీకి అధ్యక్ష స్థానంలో ఉన్న సభాపతి! ఈ విషయాన్ని పరిశీలించుకుని.. గత అనుభవాలసారాన్ని వడగట్టి.. వ్యవహరిస్తే.. ఆయనకు మరింత గౌరవం.. సభకు మరింత వన్నె చేకూరుతుందనడంలో సందేహంలేదు. ఇరు పక్షాలను(వైసీపీ-కూటమి పార్టీలు) కూర్చోబెట్టుకుని సంప్రదింపుల ద్వారా.. అయ్యన్న ఈ సమస్యను పరిష్కరించాలి. రాజకీయాలు.. పక్కన పెట్టి మరీ వైసీపీకి తగిన గౌరవం ఇచ్చేలా ఆయన పెద్ద మనసు చేసుకుంటే.. ఆయనకే కాదు.. రాష్ట్ర అసెంబ్లీకి కూడా మరింత గౌరవం పెరుగుతుంది. మరి ఏం చేస్తారో చూడాలి.

## ఓటర్లపై తీవ్ర అంబటి అక్కసు !

జరిగిన ఎన్నికల్లో పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నుంచి పోటీ చేసిన ఆయనకు ఇంటి అల్లుడే సెగ పెట్టాడు. తన మామ రాంబాబు దుర్మార్గుడని.. ఆయనను ఓడించాలని సత్తెనపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. ఏదేమైనా.. ప్రభుత్వ వ్యతిరేకతలో రాంబాబు కొట్టుకుపోయారు. ఈ ఓటమిని గౌరవంగా ఆహ్వానించి.. ప్రజలకు చేరువ కావాల్సిన రాంబాబు.. నోరు చేసుకున్నారు. ఓటర్లు తన నుంచి డబ్బులు తీసుకుని కూడా న్యాయం చేయలేదంటూ.. నిప్పులు చెరిగారు. దీనికన్నా సంజనే నయం అంటూ మరో వివాదాస్పద వ్యాఖ్య కూడా కుమ్మరించారు. తాజాగా మీడియాతో మాట్లాడిన రాంబాబు.. గత 2019 ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచిన మీరు.. ఈ ఓటమిని ఎలా చూస్తారని అడగ్గా.. సత్తెనపల్లి జనం కంటే. సుకన్యనే బెటర్. తీసుకున్న డబ్బులకు న్యాయం చేసింది. ఓటర్లు డబ్బులు తీసుకుని కూడా ఓటేయలేదు అన్నారు. ఇక, వైసీపీ కార్యాలయం కూల్చివేతపై మాట్లాడుతూ.. గతంలో టీడీపీ కార్యాలయాలు కూడా.. తాము కూల్చే సి ఉంటే బాగుండే దేమో.. కానీ, మా ముఖ్యమంత్రి(జగన్) అలాంటి పనులు చేయొద్దని తమను నిలువరించారని, మనసు చాటుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాజకీయాల్లో కక్షపూరిత కాలం నడుస్తోందన్నారు. ఏడాదిలోపే వైసీపీ విలువ, జగన్ విలువ ప్రజలకు తెలుస్తాయని.. అప్పుడు వారే తమ తప్పు తాము తెలుసుకుంటారని వ్యాఖ్యానించారు. అయితే.. ఓటర్లను తిట్టిపోసిన వ్యాఖ్యలపై సొంత పార్టీ నాయకుడు లేళ్ల అప్పిరెడ్డి విస్మయం వ్యక్తం చేస్తూ.. అంబటిని నిలువరించే ప్రయత్నం చేశారు. మరోసారి మీడియాతో మాట్లాడతాం లే! అంటూ.. అక్కడ నుంచి అంబటిని తీసుకువెళ్లిపోయారు.

## పిన్నెల్లికి తప్పదుగా !

చేసింది. మే 13న జరిగిన ఎన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయి గేటు దగ్గర ఈవీఎంను ధ్వంసం చేశారు. అనంతరం కొన్ని రోజులకు సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు కొట్టాయి.. వీడియోల ఆధారంగా ఈసీ, పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో ఎన్నికల వేళ, ఎన్నికల తర్వాత అల్లర్లలోనూ పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి. కొన్ని రోజులు హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు పారిపోయిన పిన్నెల్లి హైకోర్టు అరెస్టు మినహాయింపు ఇవ్వడంతో ఊపిరి పీల్చుకున్నాడు. కేసులు నమోదు చేసినప్పటి నుంచి నర్సరావుపేటలో మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంట్లోనే పిన్నెల్లి ఉంటున్నారు. మధ్యంతర బెయిల్ టైమ్‌లో రోజూ ఎస్పీ కార్యాలయంలో పిన్నెల్లి సంతకం పెడుతూ వస్తున్నారు. కాగా.. పిన్నెల్లితో పాటు ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిపై కూడా పలు కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు అరెస్టును తప్పించుకున్నా ఎట్టకేలకు అరెస్టు తప్పలేదు. జైలుకు వెళ్లక తప్పేలా లేదు.

## ఇదే పెద్ద బాధ్యత!

ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రంలో కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తాయని.. దీనివల్ల లక్షలాది మందికి ఉద్యోగాలు ఇవ్వవచ్చని కేఏ పాల్ తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక హోదా సాధించుకురావాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని గతంలో పవన్ కళ్యాణ్ ఆరోపించారని కేఏ పాల్ గుర్తు చేశారు. తనకు కేంద్ర నిఘా సంస్థలు సమాచారం ఇచ్చాయని పవన్ చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో అదృశ్యమైన మహిళలు ఏమయ్యారో ఆయన తెలుసుకోవాలన్నారు. అదృశ్యమైన మహిళలను ఇంటికి చేర్చి ఆ కుటుంబాలకు పవన్ కళ్యాణ్ ఆనందం కలగజేయాలని కేఏ పాల్ కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నెరవేర్చాలని కేఏ పాల్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జగన్ ను విమర్శించారని.. ఇప్పుడు ఎన్నికలు అయ్యిపోయాక కూడా ఇంకా జగన్ ను విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదనే విషయాన్ని చంద్రబాబు, పవన్ గుర్తించాలని కేఏ పాల్ కోరారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక హోదా తీసుకురావాలని వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వైసీపీ నేత వైఎస్ జగన్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, జైభీమ్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ తదితరులు ప్రత్యేక హోదా డిమాండ్ ను వినిపించారు. ఇప్పుడు తాజాగా ప్రజాశాంతి పార్టీ కేఏ పాల్ వీరికి జత కలిశారు. అయితే ప్రత్యేక హోదా అంశాన్ని కేంద్రం ఎప్పుడో అటకెక్కించేసింది. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాలు సైతం తమకు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తుండటమే ఇందుకు కారణం. మరి ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తుందా అనేది ప్రశ్నార్థకమే!

## ఏపీలో ఎమ్మెల్సీ పోరు !

గెలిపించడంలో కీలకంగా వ్యవహరించిన వర్మకు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అదేవిధంగా జనసేనలో మరో ఇద్దరు నాయకులు కూడా ఈ పదవి కోసం పోటీ పడుతున్నారని సమాచారం. ఇక, టీడీపీ నుంచి కూడా సీట్లు వదులుకుని పార్టీ కోసం కష్టపడిన దేవినేని ఉమా(మైలవరం), ఆలపాటి రాజేంద్రప్రసాద్(తెనాలి), వైసీపీ నుంచి వచ్చి టీడీపీ కోసం పనిచేసిన వారు.. కూడా ఎదురు చూస్తున్నారు. దీంతో ఎవరికి ఈ రెండు టికెట్లు ఇస్తారనేది చూడాలి. షెడ్యూల్ ఇదీ.. ం నామినేషన్లు: జూలై 2వ తేదీ వరకు అవకాశం ం నామినేషన్ల పరిశీలన: జూలై 3వ తేదీ ం నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: . జులై 5 ం 11 మంది సభ్యులున్న వైసీపీ కూడా బరిలోకి దిగితే జూలై 12న పోలింగ్ ఉంటుంది.

## ఏపీ రవాణా మంత్రికి 'రాజకీయ' కుదుపులు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా నియమితులైన.. రాయచోటి ఎమ్మెల్యే మండపల్లి రాంప్రసాద్‌రెడ్డికి భవిష్య త్తులో రాజకీయ కుదుపులు పెరగనున్నాయా? ముఖ్యంగా ప్రజా రవాణా విషయంలో కూటమి ప్రభుత్వ అధినేత, సీఎం చంద్రబాబు ఇచ్చిన వరం.. ఈయనకు ఇబ్బందిగా మారనుందా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. రెండు కీలక అంశాల విషయంలో ఇచ్చిన హామీలు... మంత్రి మండపల్లికి పరీక్షేనని చెబుతున్నారు. అయితే, ఆయన వ్యూహాత్మకంగా వేసే అడుగులు కనుక సక్సెస్ అయితే.. పెద్ద క్రెడిట్టే లభిస్తుందని చెబుతున్నారు. న్నికలకు ముందు.. చంద్రబాబు ఇచ్చిన హామీల్లో మహిళలను విశేషంగా ఆకట్టుకున్న ఉచిత ఆర్టీసీ ప్రయాణ పథకం. దీనిని అమలు చేసేబాధ్యత రవాణా శాఖ మంత్రిగా ఉన్న మండపల్లిపైనే ఉంది. రాష్ట్రంలో సుమారు రోజుకు అరకోటి మంది మహిళలు.. పలు ప్రాంతాల్లో రాకపోకలు సాగిస్తున్నారని ఇప్పటికే ఆయన ఒక లెక్క సేకరించి పెట్టుకున్నారు. వీరంతా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. రోజుకు గరిష్ఠంగా రెండు సార్లు వారు ప్రయాణించినా.. అది ఆర్టీసీపై బారం పడేలా చేస్తుంది. అలాగని హామీని అమలు చేయకా తప్పదు. ఆర్టీసీని ఉచితంగా అమలు చేస్తే.. మహిళలు మరింత ఎక్కువగా బస్సులనే ఆశ్రయిస్తారు. దీంతో ప్రస్తుతం అరకోటిగా ఉన్న మహిళా ప్రయాణికుల సంఖ్య కోటికి చేరినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు, ఆర్టీసీ ఉన్నతాధికా రులు సైతం అంచనా వేస్తున్నారు. మరింత పెరగనుంది. దీనిని ముందుగానే అంచనా వేసుకుని.. ఇబ్బందులు లేనివ్యవస్థను మంత్రి మండపల్లి తీసుకురావాల్సి ఉంది. ఇక, మరో కీలక విషయం.. వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్ ఆర్భాటంగా.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. ఈ క్రమంలోనే పీటీడీ(పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంటు)గా పేరు మార్చారు. కానీ, విభజన హామీల్లో ఒకటైన ఆర్టీసీ ఆస్తులు తెలంగాణలోనే ఉండిపోయాయి. ఇప్పటికీకొన్ని రావాల్సి ఉంది. రవాణా మంత్రిగా వీటిని ఏపీకి తీసుకురావాల్సిన బాధ్యత కూడా మండపల్లిపైనే ఉంది. అదేసమయంలో రవాణా శాఖలో కీలకమైన ఆర్టీఏ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సి ఉంది. అవినీతి రహితం చేయాలని ఎన్ని ప్రయ త్నాలు జరిగినా.. ఆర్టీయే ప్రక్షాళన కావడం లేదు. డిజిటల్ వ్యవస్థను తీసుకువచ్చి లైసెన్సులు, రవాణా రంగాన్ని ఆధునీకరిం చినా.. ఆర్టీఏలో అవినీతి ఆరోపణలు మాత్రం తగ్గడం లేదు. ఇక, రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. సో.. ఎలా చూసుకున్నా.. ఆర్టీసీ మంత్రిగా మండపల్లికి రాజకీయ కుదుపులు అయితే తప్పేలా లేవని అంటున్నారు. ఆర్టీసీకి ప్రభుత్వం బకాయి పడ్డ సొమ్మును ఆయన వసూలు చేసుకోవడం ఈ కుదుపుల్లో మరో కీలకమైన వ్యవహారం మరి ఏం చేస్తారో చూడాలి.

## రెంటికీ చెడ్డ రేవడి ఎమ్మెల్యే సంజయ్ !

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** అన్న వస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు ఊడినట్లుంది ఆ ఎమ్మెల్యే పరిస్థితి. అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిస్థితి ప్రస్తుతం అయోమయంగా మారిందని, ఇంటా, బయటా వస్తున్న వ్యతిరేకతను అధిగమించలేక కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తుంది. రాజకీయ జీవితం ప్రసాదించిన బీఆర్ఎస్ పార్టీని వీడి రాత్రికి రాత్రే



కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ ను నమ్ముకుని ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఒక్క మాట కూడా చెప్పకుండా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతో ఆయన భగ్గుమన్నాడు. ఏకంగా తన పదవికి రాజీనామా చేసేందుకే సిద్ధమయ్యారు. గత మూడు రోజులుగా ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సముదాయిస్తున్నా ఆయన ఒక్క అడుగు కూడా వెనకకు వేయడం లేదు. గత పదేళ్లుగా కేసులు పెట్టి వేధించిన నేతను తమకు చెప్పకుండా పార్టీలో ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. పాత కాంగ్రెస్ నేతలు ఎవరూ ఎమ్మెల్యే సంజయ్ ని దగ్గరకు రానివ్వడం లేదు. ఇక నాతో పాటు కాంగ్రెస్ రావాలని కోరినా ఏ ఒక్క బీఆర్ఎస్ నేతా, ప్రజాప్రతినిధి సంజయ్ వెంట వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు. బీఆర్ఎస్ నేతలు కలిసిరాక, కాంగ్రెస్ నేతలు దగ్గరకు రానివ్వక సంజయ్ ఒంటరిగా మిగిలిపోయారని అంటున్నారు. జీవన్ రెడ్డి చల్లబడేది ఎప్పుడో ? ఎమ్మెల్యే సంజయ్ భవిష్యత్ ఏమిటో వేచిచూడాలి.

## వైసీపీకి కూటమి ఎమ్మెల్యే మాస్ వార్నింగ్!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, పట్టణాల్లో ఏర్పాటయిన వైసీపీ పార్టీ కార్యాలయాలపై రచ్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. అత్యంత విలువైన స్థలాలను కారుచౌకగా లీజుకు కట్టబెట్టుకుని.. వాటిలో వైసీపీ కార్యాలయాలను ప్యాలెస్ల మాదిరిగా నిర్మిస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే కూటమి ప్రభుత్వం గుంటూరు జిల్లా తాడేపల్లిలో నిర్మిస్తున్న వైసీపీ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేసింది. దీంతో వైసీపీ నేతలు మండిపడుతున్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పార్టీ కార్యాలయాలకు స్థలాలు ఇస్తూ జీవో జారీ చేశారని గుర్తు చేస్తున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయాలన్నీ అనుమతులు లేకుండా విలువైన ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా ఆదోని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాస్ వార్నింగ్ ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మించిన



వైసీపీ కార్యాలయాలపై విచారణ జరిపిస్తామని డాక్టర్ పార్థసారథి హెచ్చరించారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మించిన వైసీపీ భవనం విషయంలో విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే తప్పుడు పనులు చేసిన అధికారుల మీద చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో వింతలు చోటు చేసుకున్నాయని డాక్టర్ పార్థసారథి హాట్ కామెంట్స్ చేశారు. ప్రపంచంలో ఎక్కడా జరగని వింతలు ఈ ఐదేళ్లలో జరిగాయన్నారు. ఆదోని పట్టణంలోని పాత ఎన్జీవో భవనాన్ని 99 ఏళ్లకు వైసీపీ లీజుకు తీసుకుందన్నారు. అది కూడా కేవలం రూ.40 లక్షలకే సొంతం చేసుకుందని ఆరోపించారు. ఇది వింత కాదా అని ఆయన ఎద్దేవా చేశారు. 99 ఏళ్లకు కేవలం రూ. 40 లక్షలు మాత్రమే వైసీపీ లీజు చెల్లిస్తే.. సంవత్సరానికి ఎంత మొత్తం చెల్లిస్తున్నట్టని నిలదీశారు. అలాగే ఇది నెలకు ఎంత మొత్తమని వైసీపీ నేతలను ప్రశ్నించారు. ఎన్జీవో భవనాన్ని 99 ఏళ్లకు రూ.40 లక్షలకే దక్కించుకోవడంపై విచారణ జరిపిస్తామని పార్థసారథి హెచ్చరించారు. ఎన్జీవో భవనాన్ని కూల్చేసిన వైసీపీ నేతలు ఫైవ్ స్టార్ హోటల్ లా నిర్మించారని.. అందులో పేకాటలు ఆడటంతోపాటు సెటిల్మెంట్లు చేయడం చేస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారథి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలో పాత ఎన్జీఓ భవనాన్ని వైసీపీ కార్యాలయానికి లీజుకు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎవరినీ వదిలిపెట్టేది లేదన్నారు.

# ఎడిటర్ వాయిస్

## తీర్పు మారినా.. మారని తీరు!

ఇటీవలి ఎన్నికల్లో జనం కర్రు కాల్చి వాత పెట్టినా%ౌ% మోడీ పరివార్‌లో ఇసుమంతైనా మార్పు లేదు. తమకు ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ఏమాత్రం సరిపడవని 18వ లోక్‌సభ సమావేశాల ప్రారంభం సందర్భంగా మరోసారి రుజువు చేసుకున్నారు. 400 సీట్లు సాధించి.. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు కాలరాయాలని కలలుగన్న కమలం పార్టీ రాజకీయాల్ని జనం ఛీకొట్టినా%ౌ% తాము సాధించింది ఘన విజయమని మోడీ చెప్పుకున్నారు. ఎన్నికల ప్రక్రియ అద్భుతంగా సాగిందని కితాబు ఇస్తూ.. ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కిన విషయాన్ని దాచిపెట్టారు. యుఎపిఎ కేసులు పెట్టి, గళమెత్తిన మేధావులను, విద్యార్థి, యువ నేతలను, ప్రబీర్ పుర్కాయస్థ లాంటి ప్రఖ్యాత జర్నలిస్టులను, ప్రతిపక్ష పార్టీల కీలక నాయకులు, సిఎంలను సైతం కేంద్ర ఏజెన్సీలతో తప్పుడు కేసులు పెడుతూ.. జైళ్లలో కుక్కుతూ%ౌ%ఎమర్జెన్సీ గురించి సుద్దులు చెబుతున్నారు. దశాబ్దం కిందటి వ్యాఖ్యలను ముందుకు తెచ్చి అరుంధతీ రాయ్‌పై తాజాగా ఉపా కేసు పెట్టడం, కేజ్రీవాల్ బెయిల్‌ను అడ్డుకోవడానికి ఇ.డి ద్వారా శతవిధాలా ప్రయత్నించడం%ౌ%ఇవన్నీ కమలం పార్టీ సర్కారు నిరంకుశ, నియంతృత్వ పోకడలు కావా? ప్రతిపక్షాలు ఈసారైనా తీరు మార్చుకుంటాయని, ప్రజాస్వామ్య హుందాతనాన్ని కాపాడతాయని ఆశాభావంతో ఉన్నానని ప్రధాని వ్యాఖ్యలు చేశారు. తీరు మార్చుకోవాల్సింది ఎవరు? గత ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వంద మంది లోక్‌సభ సభ్యుల్ని, 46 మంది రాజ్యసభ సభ్యుల్ని సస్పెండ్ చేసి.. ఎటువంటి చర్చా లేకుండా ప్రజా వ్యతిరేక చట్టాల్ని ఆమోదించుకున్నది ఎవరు? రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను, వివాదాస్పద 370 ఆర్టికల్ రద్దు, సిఎఎ.. ఇలా ఎన్నింటినో పార్లమెంట్ సభ్యుల గొంతునొక్కి%ౌ% ప్రజాభిప్రాయాన్ని బుల్డోజ్ చేసి, నిరంకుశంగా ఆమోదించుకున్న చరిత్ర మోడీ సర్కారుది కాదా! ఏ సాంప్రదాయాలు పాటించబోమని, గత పదేళ్ల నిరంకుశ, నియంతృత్వ పోకడలను ఏమాత్రం వీడబోమని%ౌ% తాజాగా ప్రొటెం స్పీకర్ విషయంలోనూ నిరూపించుకున్నారు కదా! అత్యంత సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా నియమించే సాంప్రదాయాన్ని సైతం తుంగలో తొక్కడం, ఎనిమిదిసార్లు ఎన్నికైన కె సురేష్‌ను పక్కనపెట్టి, ఏడుసార్లు ఎన్నికైన బిజెపి ఎం.పి భర్తృహరి మెహతాబ్‌ను ఎంపిక చేయడం%ౌ%ప్రజాస్వామ్య హుందాతనాన్ని కాపాడటమా? స్పీకర్‌గా అధికార పక్షం నుంచి, డిప్యూటీ స్పీకర్‌గా ప్రతిపక్షం నుంచి ఎంపికయ్యే సాంప్రదాయానికి సైతం మంగళం పాడుతూనే ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఐదేళ్లుగా ఖాళీగానే ఉంచారు. తమ స్పీకర్ అభ్యర్థి ఓం బిర్లాకు మద్దతు సాధించేందుకు ప్రతిపక్షాల్లో చీలిక తెచ్చే ఎత్తుగడలు వేస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు పోటీలో తమ అభ్యర్థిని నిలపాలని ప్రతిపక్షాలు నిర్ణయించడం సముచితం. మోడీ సర్కారు ఎత్తుగడల వెనుక ఓ స్పష్టమైన ఎజెండా ఉంది. ప్రతిపక్షాలతో ఏమాత్రం సయోధ్య లేదని, సంఖ్య తగ్గినా తమ టెంపరితనం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది.

ఈ పెడధోరణులకు అడ్డుకట్ట వేసేందుకు ఇండియా వేదిక మరింత బలంగా సిద్ధమవ్వాలి. బిజెపి గెలిచిన 240 స్థానాలకు దీటుగా%ౌ% 234 స్థానాలకు బలాన్ని పెంచుకున్న ఈ వేదిక పార్లమెంట్‌లో కీలక అంశాలు చర్చకు వచ్చేలా సమిష్టిగా సిద్ధమవడం సత్సంప్రదాయం. ఆకాశాన్నంటుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, నీట్- ఎన్‌టిఎ, ఎగ్జిట్ పోల్-స్టాక్ మార్కెట్ కుంభకోణాలు, అగ్నిపథ్ పథకం రద్దు, ఎన్నికల బాండ్ల స్కామ్‌పై సమగ్ర విచారణ, అదానీ వ్యవహారాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు, దేశవ్యాప్త కులగణన, పెట్రోలియం ఉత్పత్తుల ధరల తగ్గింపు, ఓటింగ్ ప్రక్రియపై వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తి చేయడం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వేదిక సమాయత్తమవుతోంది. పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలిచ్చారు. ప్రజాతీర్పును గుర్తెరిగి, ప్రజాస్వామ్య హననాన్ని మాని%ౌ% సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ%ౌ% ప్రతిపక్షాలనూ కలుపుకు పోవాల్సిన బాధ్యత మోడీ సర్కారుదే! లేకుంటే తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలెప్పుడూ సిద్ధంగానే ఉంటారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# రైతులకు మోడీ సర్కారు మోసం !

*మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టారు. ఎంతో వేగంగా పని చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున చేశారు. దానికి పక్కా నిదర్శనం జమ్ము కాశ్మీరుకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 370ని ఎంత వేగంగా రద్దు చేశారో దేశం చూసింది. 2019 జులై చివరి వారంలో అసాధారణ రీతిలో కాశ్మీరులో భద్రతా దళాలను మోహరించారు. ఆగస్టు రెండవ తేదీ శుక్రవారం నాడు అమరనాథ్ యాత్రీకులకు ముప్పు ఉందంటూ యాత్ర నిలిపివేయాలని భద్రతా హెచ్చరిక కాశ్మీరు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆదివారం నాడు రాష్ట్రమంతటా 144 సెక్షన్ ప్రకటించారు. ఇంటర్నెట్ నిలిపివేశారు. సోమవారం నాడు ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దానికి ముందు అదే రోజు రాష్ట్రపతి ఉత్తరువు వెలువడింది. వెంటనే మంత్రివర్గ సమావేశం, అనంతరం అదే రోజు దాని మీద రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టారు. సభ్యులకు దాని కాపీలు ఇవ్వలేదు. ఉదయం పదకొండు గంటలకు సభ సమావేశమైతే గంటన్నరలో అంటే 12.30 లోగా 57 పేజీల పత్రం మీద కావాలంటే సవరణలు ప్రవేశ పెట్టవచ్చని చెప్పారు. వాటిని చదివేందుకు కూడా ఆ సమయం చాలదు. అదే రోజు సభలో ఆమోదం కూడా పొందారు. మరుసటి ఏడాది కరోనాను అవకాశంగా తీసుకొని మూడు సాగు చట్టాలనూ అంతే వేగంగా ఆమోదించి అమలు చేసేందుకు పూనుకున్నారు. వేగంగా పని చేసే నాయకత్వ ఘనత గురించి నరేంద్ర మోడీ భక్తులు, గోడీ మీడియా పండితులను అడిగితే కొండవీటి చాంతాడంత జాబితాను మన ముందుంచుతారు. రైతుల మహత్తర ఉద్యమం కారణంగా స్వాతంత్ర్యానంతరం దేశంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను క్షమాపణ చెప్పి మరీ 2021లో వెనక్కు తీసుకోవటం కూడా వేగంగా జరిగినట్లే !*



ఈ వేగం కోట్లాది మంది కోట్లాది మంది రైతులు కోరుతున్న, గతంలో నరేంద్రమోడీ కూడా డిమాండ్ చేసిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు లేదు? రెండు సంవత్సరాల క్రితం ఎంఎస్‌పితో సహా రైతాంగ సమస్యలపై నియమించిన కమిటీ నుంచి ఇంతవరకు తాత్కాలిక నివేదికను కూడా ఎందుకు తెప్పించుకోలేదు? ఇష్టం లేని పెళ్లికి తలంబ్రాలు పోసినట్లుగా ప్రభుత్వ తీరు ఉంది. మూడు సాగు చట్టాలను 2021 నవంబరులో రద్దు చేసినపుడు వెంటనే ఒక కమిటీని వేస్తామన్నారు. వెంటనే అంటే ఎనిమిది నెలలు, 2022 జులై 12న కమిటీని వేశారు. ఆలస్యం ఎందుకంటే కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల కారణంగా ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదని, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నుంచి స్పందన కోసం ఎదురు చూడాల్సి రావటం అని వ్యవసాయ మంత్రి సాకులు చెప్పారు. ఆ కమిటీకి నివేదించిన అంశాలు, కమిటీలో ప్రతిపాదించిన వ్యక్తుల పట్ల అభ్యంతరాలు తెలుపుతూ మోర్చా తన ప్రతినిధులను పంపేందుకు తిరస్కరించింది. కేంద్ర ప్రభుత్వం–ఎన్నికల కమిషన్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను అందించాలని సమాచార హక్కు కింద కోరగా అలాంటి రికార్డులు లేవని సమాధానం ఇవ్వటాన్ని బట్టి అసలు బండారం వెల్లడైంది. అంతేకాక రైతు సంఘాలతో సంప్రదింపుల సమాచారం కూడా లేదని 2023 డిసెంబరు నాలుగవ తేదీన మరో సమాచార హక్కు ప్రశ్నకు సమాధానం వచ్చింది. ఇక ప్రభుత్వం నియమించిన కమిటీ తీరుతెన్నులను చూస్తే ఎస్‌కెఎం ఎందుకు బహిష్కరించిందో వివరణ అవసరం లేదు. మొత్తం 29 మంది సభ్యులలో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ సంస్థలు, కాలేజీల్లో పనిచేసే వారే 18 మంది ఉన్నారు. మిగిలిన పదకొండు మంది అధికారేతర సభ్యులలో ఎస్‌కెఎం నుంచి ముగ్గురిని నియమిస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. మరో ఎనిమిది మంది అధికార పార్టీ కనుసన్నలలో వ్యవహరించే రైతు ప్రతినిధులే ఉన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్. వివాదాస్పద మూడు సాగు చట్టాలను ప్రతిపాదించినపుడు వ్యవసాయ శాఖ కార్యదర్శి. మరో సభ్యుడు ఇఫ్‌కో ఛైర్మన్ దిలీప్, ఇతగాడు గుజరాత్ బిజెపి మాజీ ఎంపీ. మరొకరు ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ బికెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడైన ప్రమోద్ చౌదరి, ఐదవ సభ్యుడు సయ్యద్ పాషా పటేల్ మహారాష్ట్ర బిజెపి మాజీ ఎంఎల్‌సి, ఇలా అందరూ గత సాగు చట్టాలను అడ్డంగా సమర్థించిన వారితోనే నింపిన తరువాత ఎస్‌కెఎం గళానికి అవకాశం ఎక్కడ ఉంటుంది.


ఇక ఈ కమిటీ తొలి పద్దెనిమిది నెలల కాలంలో 35 సమావేశాలు జరిపినట్లు, ఎప్పుడు నివేదిక సమర్పిస్తుందో చెప్పకుండా పార్లమెంటుకు ప్రభుత్వం జవాబిచ్చింది. ఫిబ్రవరి తరువాత మరో రెండు సార్లు సమావేశమైనట్లు వార్తలు. ఈ కమిటీ అనేక ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. వాటి నివేదికలు ఇవ్వాలని కోరినా అందుబాటులో లేవన్నదే ప్రభుత్వ సమాధానం. గతంలో స్వామినాథన్ కమిషన్, తరువాత నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన 2016 కమిటీ కూడా అనేక అంశాలను చర్చించింది. అందువలన కొత్త కమిటీ చర్చల పేరుతో కాలయాపన తప్ప మరొకటి కాదు. వాటి సిఫార్సులకు వ్యతిరేకంగా మూడు సాగు చట్టాల్లోని అంశాలు ఉన్నాయి. అయినా మోడీ వాటిని రద్దు చేస్తూ 2021లో చేసిన ప్రసంగంలో రైతులకు కొత్త ఆశలను రేకెత్తించారు. 2014 ఎన్నికల సమయంలో బిజెపి చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం (2022) నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని 2016 ఫిబ్రవరి 28 బడ్జెట్ సందర్భంగా మోడీ చెప్పారు. అదే ఏడాది ఏర్పాటు చేసిన అశోక్ దలవాయి కమిటీ 2012–13 ఎన్‌ఎస్–ఎస్‌ఓ అంచనా ప్రాతిపదికన 2015–2016లో ఒక రైతు రాబడి ఏడాదికి రూ.96,703, నెలకు రూ.8,058 ఉంటుందని అంచనా వేసి 2022–23 నాటికి అది రూ.2,71,378–రూ.22,610 ఉండాలని, దాన్ని సాధించాలంటే ఏటా 10.4 శాతం పెరుగుదల ఉండాలని చెప్పింది. ఇప్పుడు ఎంత ఉందో ఎక్కడా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే 2018–19లో 77వ రైతు కుటుంబాల పరిస్థితి అంచనా సర్వే ప్రకారం రాబడుల మొత్తాలు రూ.1,22,616–రూ.10,218 ఉన్నట్లు తేలింది. ఈ నివేదికను 2021లో విడుదల చేశారు. దీని ప్రకారం చూస్తే వార్షిక పెరుగుదల కేవలం 2.8 శాతమే ఉంది. పదేళ్ల యుపిఎ పాలన సగటు మూడు శాతం కంటే తక్కువ. అయితే ఏ ప్రాతిపదిక లెక్కించారో చెప్పకుండా కొన్ని పంటలకు 2022 ఆర్థిక సంవత్సరంలో రాబడి రెట్టింపు ఉన్నట్లు ఎస్‌బిఐ పరిశోధనా విభాగం చెప్పిన అంకెలను బిజెపి పెద్దలు ఊరూ వాడా ప్రచారం చేశారు. గోడీ మీడియా దాన్ని ఇంకా ఎక్కువ చేసింది. నిజంగా అంత పెరిగి ఉంటే రైతాంగం ఈ ఎన్నికల్లో అనేక చోట్ల బిజెపి, దాని మిత్రపక్షాలను ఎందుకు మట్టి కరిపించినట్లు? అనేక చోట్ల రైతులు కనీస మద్దతు ధరల కంటే తక్కువకే అమ్ముకుంటున్నారు. రైతుల రాబడి రెట్టింపు ఎంతవరకు వచ్చిందన్న ప్రశ్నకు 2023 డిసెంబరులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పందిస్తూ%ౌ% వ్యవసాయం రాష్ట్రాల అంశం గనుక అవి చూసుకుంటాయని దాట వేశారు. మూడు సాగు చట్టాలను రాష్ట్రాలతో సంప్రదించకుండానే%ౌ%వాటి ఆమోదం లేకుండా అమలుకు పూనుకున్నపుడు ఈ అంశం గుర్తులేదా? రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తిని గమనించి గత ఎన్నికలకు ముందు కొంత మంది రైతులకు నెలకు రూ.500 ఏడాదికి ఆరువేల చొప్పున పి.ఎం కిసాన్ నిధి పేరుతో ఇస్తున్నారు. ఐదేళ్లలో పెరిగిన వ్యవసాయ ఖర్చులతో పోల్చితే ఇది ఏ మూలకూ రాదు. ఈ మొత్తాన్ని ఎనిమిది వేలకు పెంచనుందనే లీకులను వదిలి రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు చూసింది. ఇప్పుడు దాని గురించి మాట్లాడటం లేదు.

తాజాగా వర్తమాన ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గతేడాది ఏడు శాతం పెంచగా ఇప్పుడు ఓట్లతో నిమిత్తం లేదు గనుక 5.4 శాతం మాత్రమే పెంచారు. తాజా ఎన్నికల్లో 159 గ్రామీణ నియోజక వర్గాలలో ఓడిపోయిన బిజెపి దాన్నుంచి ఎలాంటి పాఠం నేర్చుకోలేదన్న సంయుక్త కిసాన్ మోర్చా వ్యాఖ్యను గమనించాలి. ఈ సందర్భంగా పదేళ్ల యుపిఏ పాలనలో పెరిగింది ఎంత, రాబడిని రెట్టింపు చేస్తామన్న నరేంద్ర మోడీ ఎంత పెంచారు అన్నది మీడియాలో చర్చకు వచ్చింది. దీన్ని గోడీ మీడియా మూసిపెట్టేందుకు చూసింది. ప్రభుత్వ సమాచారం ప్రకారమే మచ్చుకు సోయాబీన్‌కు గత పాలకులు, 175, పత్తికి 115 శాతం పెంచగా మోడీ పదేళ్లలో 80, 79 శాతాల చొప్పునే పెంచారు. అనేక పంటల ధరల పెరుగుదల శాతాల తీరు తెన్నులు దిగువ విధంగా (పట్టిక) ఉన్నాయి. దీనికి ఆధారం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వద్ద ఉన్న సమాచారం. ఈ కనీస మద్దతు ధరలు కూడా రైతాంగంలో కేవలం పద్నాలుగు శాతం మాత్రమే పొందుతున్నారన్నది అంచనా.

నరేంద్రమోడీ సర్కార్ రైతులకు చేసిన మేలు ఇలా ఉంది గనుకనే అనేక చోట్ల బిజెపి ఎదురుదెబ్బలు తిన్నది. గత ఎన్నికల కంటే సీట్లు, ఓట్ల శాతాన్ని కూడా కోల్పోయింది. దేశాన్ని ఊపివేస్తున్న నీట్ పరీక్షా పత్రాల కుంభకోణం ఎన్నికలకు ముందే వెలువడి ఉంటే దాని పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవచ్చు. దేశం కోసం–ధర్మం కోసమంటూ కబుర్లు చెప్పిన కాషాయదళం తీరుతెన్నులు వచ్చే ఐదు సంవత్సరాలూ వ్యవసాయ రంగంలో ఇదే విధంగా ఉండకూడదని అనేక మంది కోరుతున్నారు. పెడచెవిన పెడితే రైతాంగ ఉద్యమాలు వెల్లువెత్తుతాయి. జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 15–16 శాతమే ఉన్నప్పటికీ జనాభాలో 45 శాతం మందికి ఉపాధి చూపుతున్నది. ఇది కూడా కుదేలైతే గ్రామీణ ప్రాంతాలలో అలజడి రేగుతుంది. జులై పదవ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశం ఎన్నికల అనంతర పరిస్థితి గురించి సమీక్ష, కార్యాచరణ గురించి చర్చించనుంది.

## హెల్త్ వాయిస్

## భార్యాభర్తల బంధం దృఢంగా ఉండాలంటే



ఎన్నో సంవత్సరాలు వేర్వేరు చోట్ల పెరిగిన ఇద్దరు వ్యక్తులు పెళ్లి అనే బంధంతో ఒక్కటిగా మారి ఒకేచోట నివసించడం మొదలుపెడతారు. ప్రేమ పెళ్లి అయినా, పెద్దలు కుదిర్చిన వివాహం అయినా వారిద్దరి మధ్య బంధం బలంగా ఉండాలంటే కొన్ని విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. వాటిని పాటించాలి. భార్యాభర్తల బంధం దృఢంగా ఉంటే ఆ అలవాట్లు ఏంటో తెలుసుకుంటే.. సాధారణంగా పెళ్లిచూపులు గడిచిన తరువాత ఎంగేజ్మెంట్ ఫిక్స్ చేస్తారు. ఆ ఎంగేజ్మెంట్ రోజే పెళ్లి డేట్ ఫిక్స్ చేస్తారు. అయితే నిశ్చితార్థానికి, పెళ్లికి మధ్య కాలంలో అమ్మాయి, అబ్బాయి మాట్లాడుకోవడం అంటే చాలామంది తప్పుగా భావిస్తారు. కానీ ఈ సమయంలో వారిద్దరూ మాట్లాడుకోవడం వల్ల ఇద్దరూ ఒకరి మనసు మరొకరు అర్థం చేసుకోగలుగుతారు. నిశ్చితార్థం, పెళ్లి మధ్య కాలంలో అమ్మాయి లేదా అబ్బాయి తమ మనసులో ఉన్న ప్రశ్నలు అడగడం, తాము చెప్పాలనుకునే విషయాలను కాబోయే భాగస్వామితో చెప్పడం వల్ల ఒకరి మీద మరొకరికి అవగాహన, గౌరవం కలుగుతాయి.

నమ్మకం : పెళ్లికి ముందే భాగస్వాములు ఒకరిమీద మరొకరికి దృఢమైన నమ్మకం కలిగించడం చాలా ముఖ్యం. ఇది పెళ్లి తరువాత ఇద్దరి బంధం బలంగా ఉండటానికి సహాయపడుతుంది.

కుటుంబాలతో సమన్వయం : భాగస్వాములు ఒకరి గురించి మరొకరు అర్థం చేసుకునే ఈ కొన్ని రోజుల కాలంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా తీసుకోవాలి. దీనివల్ల మొత్తం కుటుంబాలు కూడా బంధుత్వంలో బలంగా ఉంటాయి.

**వివాహానికి సిద్ధమవడం:** ఇప్పట్లో కాబోయే జంటలు ప్రతి విషయాన్ని చర్చించుకుని మరీ నిర్ణయం తీసుకుంటున్నారు. వివాహ వేడుకకు ఇద్దరూ కలసి మానసికంగా సన్నద్ధమైతే వారి పర్సనల్ లైఫ్ కూడా ఆశాజనకంగా ఉంటుంది.

**షాపింగ్ :** పెళ్లికి చేసే షాపింగ్ అబ్బాయి అమ్మాయి ఇద్దరూ కలసి చేయడం మంచిది. వారిద్దరూ ఒకరికొకరు ఎలా ఉంటే నచ్చుతారో, వారి అభిరుచులు ఏంటో ఇక్కడ తెలుస్తుంది. కాబోయే భాగస్వామికి నచ్చినట్టు ఉండాలని వారు చేసే ప్రయత్నం కూడా ముచ్చటగా ఉంటుంది.

**ప్రధాన్యతలు:** పెళ్ళి అనే బంధంతో ఓ వ్యక్తి జీవితంలోకి వచ్చిన తరువాత ఇక జీవితంలో అన్నీ భాగస్వామికి నచ్చినట్టు ఉండాలని అనుకోకూడదు. ఎవరి ప్రాధాన్యతలు వారికి ఉండాలి. ఎవరి అభిరుచులు, ఇష్టాఇష్టాలు వారికి ఉండటం మంచిదే. సందర్భాన్ని బట్టి సర్దుకుపోవాలి కానీ పూర్తిగా వ్యక్తిగత అభిరుచులు వదలక్కర్లేదు.

**ఉద్యోగం:** ఇప్పట్లో అమ్మాయిలు, అబ్బాయిలు ఇద్దరూ కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. అబ్బాయిలను ఉద్యోగం మానెయ్యమని ఎవరూ చెప్పరు. కానీ చాలామంది అమ్మాయి ఉద్యోగం చెయ్యక్కర్లేదు అని అంటూ ఉంటారు. ఉద్యోగం విషయంలో ఇద్దరూ కలసి చర్చించుకోవడం మంచిది. అటు ఉద్యోగ జీవితాన్ని, ఇటు వ్యక్తిగత జీవితాన్ని ఇద్దరూ కలసి ఆరోగ్యంగా బ్యాలెన్స్ చేసుకునేలా నిర్ణయం తీసుకోవాలి.

**పిల్లల ఆలోచన :** ఉద్యోగం, ఇంటి బాధ్యతలు, వ్యక్తిగత సంతోషంగా గడపడం మొదలైన విషయాల గురించి ముందుగానే చర్చించుకోవాలి. పిల్లలను కనే విషయంలో ప్లానింగ్ చేసుకుంటే ఆర్థిక సమస్యలను కూడా చక్కగా బ్యాలెన్స్ చేసుకోవచ్చు. ఎందుకంటే పిల్లలకు ప్లాన్ చేసిన తరువాత చాలావరకు మహిళలు ఒకటి రెండేళ్లు అయినా ఉద్యోగానికి దూరంగా ఉండాల్సి ఉంటుంది.

## సజ్జ ఉల్లిపాయ ముట్టీలు



కావలసిన పదార్థాలు:
సజ్జ పిండి – ఒక కప్పు, సన్నటి ఉల్లి తరుగు – అర కప్పు, అల్లం వెల్లుల్లి పచ్చి మిర్చి ముద్ద – అర టీ స్పూను, జీలకర్ర పొడి – 1 టీ స్పూను,
నూనె – తగినంత, కరివేపాకు – 4 రెమ్మలు, పసుపు – పావు టీ స్పూను, మిరప కారం – ఒక టీ స్పూను,పంచదార – పావు టీ స్పూను
ఇంగువ – పావు టీ స్పూను, ధనియాల పొడి – ఒక టీ స్పూను, ఆవాలు – అర టీ స్పూను,బేకింగ్ సోడా – కొద్దిగా జీలకర్ర – అర టీ స్పూను, ఉప్పు – తగినంత, క్యారట్ తురుము – అలంకరించడానికి తగినంత,కొత్తిమీర – అలంకరించడానికి తగినంత

**తయారుచేసే విధానం:** ఒక పాత్రలో సజ్జ పిండి, ఉల్లి తరుగు, పసుపు, మిరప కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, అల్లం పచ్చిమిర్చి వెల్లుల్లి ముద్ద, పంచదార, బేకింగ్ సోడా, ఉప్పు, కొద్దిగా నూనె వేసి బాగా కలపాలి. నీళ్లు పోసి పిండిని ముద్దగా కలపాలి. చిన్న చిన్న ఉండలుగా చేసి పక్కన ఉంచాలి. ఒక్కో ఉండను పొడవుగా సన్నగా ఒత్తాలి. స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె పోసి కాగాక ఇంగువ, ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడించాలి. కరివేపాకు జత చేసి మరోమారు కలపాలి. తయారుచేసి ఉంచుకున్న రోల్స్‌ను వేసి జాగ్రత్తగా కలపాలి. అర కప్పు నీళ్లు జత చేసి, కొద్దిగా కలిపి, సన్నటి మంట మీద సుమారు పది నిమిషాల పాటు ఉడికించాలి. మధ్యలో ఒకసారి నెమ్మదిగా కలపాలి. బాగా ఉడికాయా లేదా అని టూత్ పిక్‌తో గుచ్చి పరిశీలించాలి. ఉడికిన వెంటనే దింపేసి కొత్తిమీర, క్యారట్ తురుములతో అలంకరించి, వేడివేడిగా అందించాలి.



## నెమలి ఈక ఇంట్లో ఉంచితే జరిగేదేంటి?

సనాతన ధర్మంలో నెమలి ఈకను చాలా పవిత్రంగా భావిస్తారు. నెమలి ఈకలను చూడగానే మనసులో పాజిటివ్ ఎనర్జీ ప్రవహిస్తుంది. శ్రీకృష్ణుడు నెమలి ఈకలను తలపై ధరిస్తాడంటే దీనికి ఎంత ప్రాదాన్యత, పవిత్రత ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. నెమలి ఈక ఇంట్లోకి సానుకూల శక్తిని తెస్తుంది. కష్టాలు తీరిపోతాయని చెబుతారు. నిజంగానే నెమలి ఈక సమస్యలను పరిష్కరిస్తుందా? శాస్త్రాలు ఏం చెబుతున్నాయి? తెలుసుకుంటే.. **రాహుదోషానికి:** రాహు దోషం ఉన్నవారికి చాలా ఇబ్బందులు ఉంటాయి. ఈ దోషం వల్ల నిరంతరం ఇబ్బంది పడుతుంటారు. ఇంటికి తూర్పు లేదా వాయువ్య దిశలో నెమలి ఈకను ఉంచాలి. నెమలి ఈకను ఉంచడం వల్ల ఇంట్లో రాహువు ప్రభావం తొలగిపోతుందని నమ్ముతారు. **లక్ష్మీదేవి అనుగ్రహం పొందడానికి:** సనాతన ధర్మంలో నెమలి ఈకలను చాలా పవిత్రంగా భావిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఇంట్లో నెమలి ఈకలను ఉంచడం ఇంటి గొడవలను నివారిస్తుంది. కుటుంబంలో ప్రేమ కూడా పెరుగుతుంది. లక్ష్మి దేవికి శాంతి అంటే చాలా ఇష్టం, అందుకే ఇంట్లో నెమలి ఈకలను భద్రంగా ఉంచాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ కుటుంబంపై ఉంటాయి. **వ్యాపారంలో శ్రేయస్సు :** వ్యాపారంలో ఎదుగుదల ఉండాలని కోరుకుంటే వ్యాపార స్థలంలో లేదా దాని ప్రధాన ద్వారం వద్ద నెమలి ఈకను ఉంచాలి. నెమలి ఈకను తూర్పు దిశలో ఉంచాలని గుర్తుంచుకోండి. ఈ పరిష్కారం వ్యాపారానికి అద్భుతమైన ప్రయోజనాలను తెస్తుంది. **సంబంధాలలో ప్రేమ పెరుగుతుంది :** సంబంధాలు బలపడాలన్నా, బంధాల మధ్య అన్యోన్యత పెరగాలన్నా ఇంట్లో వేణువుతో పాటు నెమలి ఈకలను ఉంచాలి. ఇలా చేయడం ద్వారా సంబంధాలలో ప్రేమ ఎల్లప్పుడూ ఉంటుంది. అయితే ఈ పరిహారం చేసేటప్పుడు, వేణువు ముఖం తూర్పు దిశలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ జూన్/27/2024




www.viswamvoice.com

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి మంత్రి సుభాష్**

**ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో అవినీతి ఆరోపణలు చేసిన సుభాష్**

**వైసిపి మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణపై అవినీతి ఆరోపణలు**

**రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్.ఖాదర్ భాషా రామచంద్రపురం పట్టణంలోని వివిఎస్ఎం కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన జరిగింది. ఈకార్యక్రమంలో డి.ఎస్.పి బి రామకృష్ణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లి బంగారు జీవితం నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకుని మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని కోరారు. డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రామచంద్రపురం పట్టణంలో వివిఎస్ఎమ్ కాలేజీ నుంచి మార్కెట్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం డిఎస్పి బి కృష్ణ,ఆర్డీవో సుధాసాగర్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ ప్రవీణ్,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.దొరరాజు, మండపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.శ్రీధర్ కుమార్, ఇన్స్పెక్టర్ ఫణి కుమార్, రామచంద్రపురం ఎస్ఐ కే. సురేష్ బాబు,ద్రాక్షారామ ఎస్ఐ జి.సురేంద్ర,పామర్రు ఎస్సై జానీ భాష,మండపేట ఎస్సై ఐ హరికోటి శాస్త్రి,మండపేట రూరల్ ఎస్సై చైతన్యకుమార్, రాయవరం ఎస్సై జి. సురేష్,సబ్జెక్ట్ సూపరిడెంట్ రమణ బాబు మరియు ప్రజా ప్రతినిధులు వి ఎస్ ఎం కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

**వేణు పై ఆరోపణలు :** మాజి మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ పై ద్రాక్షారామలో అవినీతి ఆరోపణలు చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. భీమేశ్వర స్వామి ఆలయం పై వస్తున్న ఫిర్యాదుల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. గత వైసీపీ పాలనలో మాజీ మంత్రి అనేక అవినీతికి పాల్పడ్డారని,కోట్ల రూపాయలు స్వాహా చేశారని అన్నారు. జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు భీమేశ్వర స్వామి ఆలయంలో అవినీతి జరిగిందని,పలు సందర్భాల్లో తన దృష్టికి వచ్చిందని అందుకే ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. మంత్రి వేణు తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం అవినీతి కి పాల్పడి మింగేసారని అన్నారు. ఆలయంలో స్వామి వారి రథాన్ని నిర్మించేందుకు





అనేకమంది దాతలు కోట్ల రూపాయల్లో విరాళాలు ఇచ్చినప్పటికీ తన సొంత ఖర్చులతో రథాన్ని నిర్మించి నట్లు చెప్పుకుంటూ తన పేరు వేయించుకుని,ఏమేశ్వరా స్వామి ఆలయం ఈవో తారకేశ్వరరావు అండదండలతో సిబ్బంది చేతివాటం ప్రదర్శించి ఆలయంలో ఉద్యోగం చేస్తూ వేల రూపాయలు తీసుకుంటూ అనేక అవకతవకులకు పాల్పడ్డారని,ఆలయంలో కంప్యూటర్ లాంటి వివిధ ఆయన పరికరాలలో కూడా అవినీతి జరిగిందని,అలానే ఆలయంలో వంట చేస్తున్న వంట బ్రాహ్మణులు కూడా వదలలేదని మరియు స్వామివారి దర్శనం టికెట్లు విక్రయాల విషయంలో కూడా అనేక మోసాలు జరిగాయని వైసిపి మాజీ మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ పై నిప్పులు చెరిగారు. ఆలయంలో జరిగిన అవినీతి పై నిగ్గు తెలుస్తామని అవినీతికి పాల్పడ్డ వారిని సహకరించే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాకుటుంబానికి న్యాయం చేయండి

# మమ్మల్ని రక్షించండి

**రావాల్సిన సొమ్ముకోసం ఓ కుమారునితో కల్సి బాధిత మహిళ ధర్నా**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి వ్యాపారం పేరిట బట్టల దుకాణం లో మొత్తం పెట్టుబడి తన భర్తతోనే పెట్టించి, మోసం చేసిన వ్యక్తుల నుంచి సొమ్ము ఇప్పించి,తమ కుటుంబానికి న్యాయం చేసి, రక్షించాలని కూరపాల సుకన్య అనే బాధిత మహిళ వేడుకుంది. ఈమేరకు త్రీటౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసి, మోసం చేసిన వ్యక్తులకు చెందిన రామచంద్రరావు పేటలోని ఇంటి దగ్గర మంగళవారం ధర్నాకు దిగింది. కుమారునితో కల్సి ఆందోళన చేపట్టిన ఆమె మాట్లాడుతూ సిటీఆర్ ఐ సంజీవ్ నగర్ లో నివసిస్తున్న తాము దానవాయిపేటలో బట్టల దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తుంటే, ఏం జి మార్కెట్ లో బట్టల వ్యాపారం చేస్తున్న రెడ్డి దుర్గాప్రసాద్ అతడి తండ్రి రెడ్డి శ్యాం సుందర్ లు తన భర్తను భాగస్వామిగా చేసుకుని 2023లో తాడేపల్లి గూడెంలో వ్యాపారం ప్రారంభించారని తెలిపారు. పేరుకే ఉమ్మడి వ్యాపారమని,దాదాపు కోటి రూపాయలు తన భర్తతో అప్పులు చేయించి పెట్టుబడిగా పెట్టించారని, దుర్గాప్రసాద్ కేవలం మూడు లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టి,ఆతర్వాత విలాసాల కోసం ఆ సొమ్ము వాడేసుకున్నాడని పేర్కొన్నారు. వ్యాపారం కోసం తన భర్త చేసిన అప్పులు తీర్చాలని అడుగుతుంటే మాట్లాడ్డం లేదని, పైగా అప్పుల వాళ్ళను తమ ఇంటిపైకి ఉసిగొల్పుతున్నారని ఆమె ఆవేదన చెందారు. ఇది తట్టుకోలేక తన భర్త ఇల్లు వదిలి వెళ్లిపోయారని, దీంతో దుర్గాప్రసాద్ షాపులో సరుకు అంతా దొంగతనంగా పట్టుకుపోయారని సుకన్య ఆవేదన చెందారు. తన భర్త వెళ్ళిపోయాక షాపు దగ్గరకు తనను,తన కుమారుడిని రానిచ్చేవారు కాదని, పైగా దుర్గాప్రసాద్ రాత్రి సమయంలో మద్యం సేవించి తన ఇంటికి వచ్చి వేధించడం మొదలు పెట్టాడని సుకన్య పేర్కొన్నారు. గత ఏప్రిల్ లో గోదావరి గట్టు దగ్గరకు మాట్లాడ్డం కోసం పిలిచి అసభ్యంగా ప్రవర్తించారని విషయం పెద్దమనుషుల దృష్టికి తీసుకెళ్లామని, దాంతో బొమ్మన జయకుమార్, అడపా వెంకట రమణ సమక్షంలో ఆడిటర్ల ముందు కూర్చోపెట్టి లెక్కలు తేల్చి, దుర్గాప్రసాద్, శ్యాం సుందర్ లదే తప్పని తేల్చారని ఆమె వివరించారు. దీన్ని తట్టుకోలేక పెద్దల ముందే తనను దూషించి దురుసుగా ప్రవర్తిస్తూ వెళ్లిపోయారని దాంతో పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తమకు న్యాయం చేసేవరకు కదిలేది లేదని దుర్గాపసాద్, శ్యాం సుందర్ ఇంటిముందు సుకన్య కుమారునితో కలసి ధర్నాకు దిగింది.

**ఎన్ ఎఫ్ సి ఎల్ కార్మికులపై యాజమాన్యం ఒత్తిడి తీసుకురావడంతో**

# నిరసన చేపట్టిన కార్మికులు





**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడలో ప్రముఖ పారిశ్రామిక సంస్థ నాగార్జున ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ యాజమాన్యం మార్పుతో ఏఎమ్ గ్రీన్ అమోనియా సంస్థ క్రింద మారిపోయింది. ఈ మార్పు సమయంలో ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులను యధావిధిగా వాళ్ల పనులు వాళ్ళు చేసుకోవచ్చని ఏయం గ్రీన్ అమోనియా యాజమాన్యం తెలిపారు. కానీ ఇప్పుడు మొత్తం కార్మికులు అందరూ రాజీనామా చేసి. తామిచ్చిన అప్లికేషన్స్ ఫిల్ప్ చేసి.ఏయం గ్రీన్ అమ్మోనియా కంపెనీ కార్మికుల కింద జాయిన్ అవ్వాలని ఈ కొత్త సంస్థ పేర్కొంది. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ తో యాజమాన్యం కార్మికులు ఇప్పటికీ రెండు దఫాలుగా చర్చలు జరిపారు. మూడో దఫాగా జూలై 25న చర్చలు జరిగే వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని యాజమాన్యానికి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ తెలిపారు. అయినా ఈ విషయాన్ని యాజమాన్యం పట్టించుకోకుండా కార్మికులపై ఒత్తిడి తీసుకురావడంతో నిరసన చేపట్టిన కార్మికులు. దీనికి నిరసనగా కార్మికులందరూ ఫ్యాక్టరీ మొదటి గేటు దగ్గర నిరసనలు చేపట్టారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవము



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల



నిరోధించడం పై ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం ఈ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించినారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి భానుగుడి సెంటర్ వరకు జరిగింది. సెబ్ అడిషనల్ ఎస్పీకె.శ్రీలక్ష్మి విద్యార్థులు అందరితోను మాదకద్రవ్యాలకు వ్యతిరేకం గా ప్రతిజ్ఞ చేయించినారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని, సదరు మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వార్కి కౌన్సిలింగ్ ఇచ్చి సరియైన మార్గం లోనికి తీసుకురావాలని అదే విధంగా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వారి సమాచారమును సంబంధిత కంట్రోల్ రూమ్ కు తెలుపవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కె.శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ ఇన్చార్జి, సైకాలజిస్ట్ డా.సుందరరాజు, ఆదిత్య నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ డా.సుగుణ, గవర్నమెంట్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎంవిజి వర్మ, ఆర్కే నర్సింగ్ కాలేజ్ ఇంచార్జ్ జాన్ లివింగ్ స్టన్, శ్యాం ఇన్స్టిట్యూట్ పిఈటి కాంతారావు, ఆర్కే నర్సింగ్ కాలేజ్, ఆదిత్య నర్సింగ్



కాలేజ్,గవర్నమెంట్ ఐటిఐ శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి, విద్యార్థినిలు, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ సిబ్బంది, సెబ్, డార్ సిబ్బంది మరియు సివిల్ పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.



కూరగాయల ధరలు

# అదుపులో ఉంచాలి

**సిపిఎం డిమాండ్**



కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలను అదుపులో ఉంచాలని సిపిఎం డిమాండ్ చేసింది. స్థానిక సుందరయ్య భవన్ లో దుంపల ప్రసాద్ అధ్యక్షతన సిపిఎం నగర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ ఇటీవల అన్ని రకాల కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలి సూచిక లో, పౌష్టికాహారం లో వెనుకబడిన మన దేశంలో నిత్యావసరాలు, కూరగాయల ధరల పెరుగుదల వల్ల ప్రజలు ఆహార స్వీకరణకు పరిమితులు విధించుకుంటున్నారని తెలిపారు. కార్మికుల వేతనాలు కంటే ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ధరల స్థిరీకరణ కొరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దళారీ వ్యవస్థ పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కూరగాయల ధరలు అదుపులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు. సమావేశం లో ముందుగా ఇటీవల మరణించిన సిపిఎం నాయకులు సిహెచ్. సత్యనారాయణ రాజు, తూర్పుగోదావరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి బి. రాజులోవ, పార్టీ అభిమాని సావిత్రమ్మ లకు సంతాపం తెలిపారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు భవిష్యత్తు కర్తవ్యాలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కె. నాగ జై, సిహెచ్. వేణు, మలక వెంకట రమణ, సూరిబాబు లతో పాటు సుబ్బారావు, స్వామి, వెంకట్రావు, హరనాధ్, ఏడుకొండలు, సతీష్, వాసు, సంజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 29న పంతం సందీప్ పుట్టినరోజు

**శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తనయుడు యువకిశోరం పంతం సందీప్ పుట్టినరోజు పురస్కరించుకుని శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లాస్ హౌస్ సెంటర్ కాకినాడ వద్ద జూన్ 29వ తేదీ ఉదయం 9 గంటల నుండి మెగా రక్తదాన శిబిరం నిర్వహణ జరుగుతుంది. కావున పంతం నానాజీ అభిమానులు, సందీప్ శ్రేయోభిలాషులు, స్నేహితులు జనసైనికులు కూటమి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.

# సిటీ ఎమ్మెల్యేను కలిసిన సిఐటియు నేతలు

**కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి నేతృత్వంలో సిఐటియు నగర నాయకులు బుధవారం ఉదయం ఆయన నివాసంలో కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బేబిరాణి మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిజిహెచ్, నగర పాలక సంస్థ వంటి ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశా, విఓఎ, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీం వర్కర్స్ వేతనాలు, ప్రమోషన్లు, ఉద్యోగ భద్రత వంటి విషయాల్లో గత ప్రభుత్వానికి భిన్నంగా కార్మిక శ్రేయస్సు కోసం పనిచేయాలని కోరు కుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఆయా శాఖల మంత్రులు పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకున్న తరువాత రంగాల వారీగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ఆశా వర్కర్స్ జిల్లా నేత చంద్రమళ్ళ పద్మ, మధ్యాహ్న భోజన పథకం నాయకురాలు నర్ల ఈశ్వరి, క్లాప్ వాహన డ్రైవర్ టి. శ్రీనివాస్, యు.పి.హెచ్.సి. ఎంప్లాయీస్ నాయకులు జివివి సత్యనారాయణ, అంగన్వాడీ నగర నాయకులు రమణమ్మ, నీరజ, జ్యోతి, రమ, సరోజ,విజయ, ఆశా యూనియన్ నగర నాయకులు భారతి, పద్మ, పాప, రాణి, వేణు, లీలావతి, మీనాక్షి తదితరులు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.

## కె.ఆర్ అండ్ ఆర్.ఆర్

# ఫ్రూట్ జ్యూస్ సెంటర్

### నూతన బ్రాంచి రావులపాలెంలో ఘనంగా ప్రారంభం





**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రికి చెందిన కనకాల రాజా, ఎస్ రమేష్ సారధ్యంలో కె ఆర్ అండ్ ఆర్ ఆర్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ సెంటర్ లో నడుస్తుండగా, ఇప్పుడు కోనసీమ ముఖద్వారం అయిన రావులపాలెంలో బ్రాంచి ఏర్పాటు చేశారు. ఈ బ్రాంచ్ నీ రాజమండ్రి బేతేలు ప్రార్ధన మందిరం అధినేత పాస్టర్ సాల్మన్ రాజు బుధవారం ఉదయం దైవప్రార్థన చేసి ఆశీర్వదించి రిబ్బన్ కట్ చేసి, నూతన బ్రాంచిని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశ రావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పంతం చారిటబుల్ ట్రస్ట్ అధినేత పంతం కొండలరావు, మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, రాజకీయ ప్రముఖులు రెడ్డి రాజు, రెడ్డి మణి, మాజీ కార్పొరేటర్లు బాక్స్ ప్రసాద్, మానే దొరబాబు, మింది నాగేంద్ర, అడపా రాజు, ఒంటెద్దు సూరిబాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన బ్రాంచి ద్వారా రావులపాలెం వాసులను ఆకట్టుకుని వ్యాపారంలో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కే అర్ అండ్ అర్ అర్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ప్రథమ కొనుగోలుదారులు దైవజనురాలు క్యాష్ కౌంటర్ నీ ప్రారంభించారు. అతిథులకు అధినేతలు కనకాల రాజా, ఎస్ రమేష్ సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి నుంచి కె ఆర్ జ్యూస్ పాయింట్, రాజమండ్రి వారి రోజ్ మిల్క్, అమూల్ ఐస్ క్రీమ్స్ తో ఈ బ్రాంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో ఫాస్ట్ ఫుడ్స్ కూడా పెడతామని తెలిపారు. అలాగే హోల్ సేల్ ఫ్రూట్స్ వ్యాపారం కూడా పెట్టామని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ద్వారా మంచి రుచికరమైన వెరైటీలు అందుబాటు లోకి తేస్తున్నాము అని తెలిపారు. రాజమండ్రిలో ఎలా ఆదరించారో ఇక్కడ కూడా ప్రజలు తమను ఆదరించి ప్రోత్సహించాలని కోరారు. బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ కె ఆర్ జ్యూస్ పాయింట్, రోజ్ మిల్క్ రాజమండ్రిలో ఎలా విజయం సాధించారో అలాగే రావులపాలెం పరిసర గ్రామ ప్రజల ఆదరాభిమానాలు పొంది ఇక్కడ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇక్కడి ప్రజలు, పెద్దలు కూడా కనకాల రాజా, ఎస్ రమేష్ లను ఆశీర్వదించాలని కోరారు.

# ఆశ వర్కర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తాం


### రేడియాలజిస్టను ఏర్పాటు చేసి సీటీ స్కాన్ ను అందుబాటులోకి తెస్తాం
### ఆశ వర్కర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆశ వర్కర్లు తన దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీని వాస్ అన్నారు. రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో బుధవారం ఆయన ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు తమ సమస్యలను విన్నవించారు. గర్భిణీలను తీసుకువస్తున్న తమకు ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, కనీసం కూర్చునేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదన్నారు. తమను లోనికే రానివడం లేదని, గర్భిణీలు కానీ బాలింతలకు కానీ ఏ సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని, సీరియస్‌గా ఉన్నప్పుడు తీసుకువస్తే ఇప్పుడెందుకు తీసుకువచ్చారు మీరు ఫలానా రోజు రావాలి కదా అంటూ గదమాయించి పంపేస్తున్నారని ఆశ వర్కర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమను గైనకాలజీ బ్లాక్‌లోకి అనుమతించాలని, అలాగే గర్భిణీలకు ట్రీట్‌మెంట్ జరుగుతున్న సమయంలో తాము విశ్రాంతి తీసుకునేందుకు ఒక గది కేటాయించాలని కోరారు. ఆశ వర్కర్ల వినతిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఆరోగ్యకర రాజమండ్రి మన ధ్యేయమని, అందుకు అందరూ సహకరించాలన్నారు. తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా గైనకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. గర్భిణీలను క్షేమంగా ఆసుపత్రికి తీసుకువచ్చి తిరిగి వారి గమ్యాలకు చేర్చే బాధ్యత ఆశ వర్కర్లదేనని అన్నారు. ఆసుపత్రిలో బర్త్ రేట్ తగ్గిందని సూపరింటెండెంట్ వారు చెబుతున్న నేపథ్యంలో ఆ రేటును పెంచాలని సూచించారు. ప్రతి 15 రోజులకు తాను ఆసుపత్రిలో సమావేశం నిర్వహిస్తానని, రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసు కోవడం జరుగుతుందన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. అనంతరం సూపరింటెండెంట్ లక్ష్మీ సూర్య ప్రభ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గర్భిణీల పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను సూచించారు. ఆశ వర్కర్ల కోసం ఒక గదిని కేటాయించడం జరుగుతుందని, అయితే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించి గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ కె వెంకటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికుల

# యూనియన్ నూతన బాడి ఎన్నిక



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్త పట్నంలోని శ్రీ సత్యసాయి డ్రిం కింగ్ వాటర్, పురుషోత్తపట్నం ప్రాజెక్ట్ నందు పని చేస్తున్న కార్మి కులు, తమ యూని యన్ పాత బాడిలోని 7గురి మెంబర్లను వారి పదవీకాలం ముగియటంతో వారి స్థానంలో నూతన బాడిని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో బాగంగా యూనియన్ ప్రెసిడెంట్ అభ్యర్ధిగా కట్టుమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీగా ఉందుర్తి ఇస్సాకు ఇతర నాయకులను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన నాయకులందరూ తమ పదవులకు న్యాయం చేస్తామని, కార్మికులకు అండగా ఉంటామని, తమ న్యాయమైన, చట్టపరమైన డిమాండ్లను , ఆర్ డబ్ల్యూ ఎస్-ఎస్ అదికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, తమకు రావలసిన బకాయి జీతాలు రాబట్టుటకు తగు ప్రయత్నాలు చేస్తామని తెలియజేసారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు, ఇతర కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

# కల్కి సినిమా టికెట్స్ దోపిడీని అరికట్టాలి

### ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహణ.. అధ్వాన్నంగా సినిమా థియేటర్స్ నిర్వహణ
### అధికారులు థియేటర్స్ పై చర్యలు తీసుకోవాలి.. టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్




**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 27న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతున్న కల్కి సినిమాకు హైదరాబాద్ ఐమాక్స్ థియేటర్లో విక్రయించే రేటు కన్నా ఎక్కువగా భద్రాచలంలో ఎన్నడూ లేని విధంగా రూ.375లు ఒక షోకు థియేటర్ యాజమాన్యం తీసుకుంటున్నారని , సామాన్యుడికి టికెట్ రేట్లు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాచలం ఆర్డీవో కె దామోదర్ కు టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమానులు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచారని . సామాన్య మానవుడు తమ అభిమాన హీరో సినిమా చూడాలంటే రూ.375లు అంటే అసలు చాలామందికి సాధ్యపడదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో 75 రూపాయలు పెంచమని ఉంది కానీ నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ యజమానులు 375 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఆన్లైన్లో విక్రయాలు పెడుతున్నారని పేర్కొన్నారు. దీంతో అదనంగా రూ.30లు చెల్లించాల్సి వస్తోందన్నారు. థియేటర్ల నిర్వహణ చూస్తే అంతంత మాత్రమే. పేరుకు మాత్రమే ఏసి , ఏసీ హాళ్లు. కనీసం గాలి కూడా రాని పరిస్థితి. ఘోరమైన సీట్లు ఏర్పాటు. సీట్ మీద కూర్చుంటే చేతులకు , కాళ్ళకి దెబ్బలు తలిగే పరిస్థితి. టాయిలెట్లు అధ్వాన్నంగా ఉన్నాయి. భద్రాచలంలో ఆన్లైన్లో టికెట్స్ విక్రయం వ్యవస్థను తీసేయాలి. టికెట్లు బుకింగ్ లోనే ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు అమ్మాలని అన్నారు. అధికారులు భద్రాచలంలో థియేటర్లను తనిఖీలు చేసి తగు విచారణ చేపట్టాలని , అభిమానులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని భద్రాచలం ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ పేర్కొన్నారు.

## గుడ్ కేర్ వృద్ధాశ్రమంలో ముప్పిడి సంతోష్

# పుట్టిన రోజు వేడుక!

### వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు బియ్యం వితరణ!



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప.గో.జిల్లా పెంటపాడు మండలం కోరుమిల్లి గ్రామ వాస్తవ్యులు ముప్పిడి శ్రీను, సోని దంపతుల 2వ కుమారుడు సందేష్ పుట్టినరోజు సందర్భంగా బొమ్మూరు గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ లో వృద్దులకు సమక్షంలో కేకు కట్ చేసి వృద్ధులకు అందజేశారు. ఈ సంధర్బంగా గుడ్ హెయిర్ హెల్పింగ్ సొసైటీ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ చిట్టమ్మ కుమారులు సాత్వీక్, సందేష్, వృద్ధాశ్రమ నిర్వాహకులు కావూరి సురేష్ కుమార్, కావూరి వరలక్ష్మి, ఫ్రెండ్స్ రీఫత్ బాబు, సన్ని పాల్గొన్నారు.

## సారాఅమ్మకాలు నిలిపివేయాలని

# అధికారులకు మహిళల వినతి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో అధికారుల కళ్ళుగప్పి విచ్చలవిడిగా నాటు సారా వ్యాపారం జరుగుతుంది. రఘుదేవపురం లోని వడ్డీల పేటకు చెందిన మహిళలు తమ పేటలో విచ్చలవిడిగా సారా వ్యాపారం జరుగుతుందని పెద్దలతో పాటు పిల్లలు కూడా నాటు సారాకు అలవాటు పడి తమ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని మా కుటుంబాలకు శోకాన్ని మిగులుస్తున్నారని వాపోయారు. సారా వలన మా కుటుంబాలు వీధిన పడుతున్నాయని వారు తెలియజేశారు. సుమారుగా 10 మంది నాటు సారా వ్యాపారులు మా పేటలో ఉన్నారని తెలియజేశారు. సారా వ్యాపారులను అడిగితే ప్రతి నెల మేము అధికారులకు సొమ్ము చెల్లిస్తున్నామని మీరు ఎవరికి చెప్పినా మాకు భయం లేదు దిక్కున చోట చెప్పుకోమనిచెప్తున్నారని వాపోయారు .అధికారులు స్పందించి సారా అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుచున్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

# మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పువ్వాడ సత్యమాంబ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రేపు మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని 9, 10 తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజు పాల్గొని డ్రగ్స్ వలన కలిగే పర్యవసానాలు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నూరి సతీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు శంకరరావు, సింహాద్రి, బ్రహ్మాజీ , తమ్మయ్య మరియు రెడ్ క్రాస్ సిబ్బంది సుధాకర్, సురేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ నియంత్రణే

# లక్ష్యంగా కృషి చేద్దాం

### తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ పిలుపు.. యువతపై మాదిక ద్రవ్యాలు ప్రభావం పడకుండా అరికడదాం
### జిల్లాలో మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి జిల్లాలో అవగాహన ర్యాలీలు





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డేను పురస్కరించు కొని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ నుండి మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవ గాహన ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు తూర్పుగోదావరి జిల్లా అంతట ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియో గం, వాటి దుష్ప్ర భావాలను గురించి అవగా హన కలిగించడం జరిగిన దన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారో గ్యాలు తలెత్తుతా యని, అందుకే దేశభవిష్య త్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బం దీగా అరికడదా మన్నారు. ప్రతి ఏటా జూన్ 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ. కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగి స్తున్న వారి గురించి సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తే, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో అడిషనల్ ఎస్పీ (ఎస్ ఈ బి)పి సోమశేఖర్, డి.ఎస్.పి (సెంట్రల్ జోన్)విజయ్ పాల్, డీఎస్పీ (సౌత్ జోన్) ఎం. అంబికా ప్రసాద్, ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) వీరయ్య గౌడ్ ఇతర అధికారులు, సిబ్బంది ఆదిత్య కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో

# ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల నిర్వహణలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పుష్కర ఘాట్ నుండి కోటిపల్లి బస్టాండ్ వరకు 500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ కి ముందు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్ ఐ.పీ.ఎస్. మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాల బారిన పడకూడదని క్రమశిక్షణతో వారి లక్ష్యాన్ని చేరుకోవాలని ,వీటి వలన కలిగే అనేక దుష్పరిణామాల్ని ఉటంకిస్తూ వారు అవగాహన సందేశాన్ని ఇవ్వడం విశేషం. అనంతరం ఈ ర్యాలీని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్ ఐ.పి.ఎస్ ప్రారంభించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లను ఉద్దేశించి విద్యార్థులు వీటి వలన కలిగే అనేక దుశ్చర్యలు నేర ప్రవృత్తిని తెలుసుకుని వ్యవహరించాలని వాటి జోలికి పోకుండా తమ చదువుపై శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలని చెప్పారు. ఈ ర్యాలీలో ఆరోగ్యం ముద్దు పదార్థాలు వద్దు, దురలవాట్లను మానుకుందాం, డ్రగ్స్ రహిత జీవితాన్ని గడుపుదాం! లీవ్ ఫ్రీ లీవ్ డ్రగ్స్ ఫ్రీ! యువర్ హెల్త్ ఈజ్ వెల్త్, సే నో టు డ్రగ్స్! అను నినాదాలతో ఈ ర్యాలీతో మార్మోగింది. ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు జి ఎన్. వి. ఏ. బి .ఎస్ మహాలక్ష్మి , రమణ, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, సి.ఆర్.టి సిబ్బంది టి.వీరాంజనేయులు, సూర్యకుమార్, నారాయణ జూనియర్ కళాశాల సిబ్బంది వంశీ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సెంట్రల్ జోన్ డిఎస్పి కె .విజయపాల్ , సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్, అడిషనల్ ఎస్పీ సోమశేఖర్, వన్ టౌన్ సి.ఐ .పుల్లారావు, త్రి టౌన్ సి.ఐ ప్రసన్నవీరయ్య గౌడ్, తదితర సెంట్రల్ జోన్, సౌత్ జోన్ పోలీస్ సిబ్బంది మొత్తం ఈ ర్యాలీలో పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు మరియు ఆదిత్య విద్యాసంస్థల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు పర్య వేక్షణలో కోటిపల్లి బస్టాండ్ వద్ద సభ జరిగింది .ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.బి హెచ్.వి.రమాదేవి, కె.మహేశ్వరిలు సహకరించారు.

### జిల్లాలో డయేరియా వ్యాధి నియంత్రణకు సమగ్ర కార్యాచరణ

# ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి.. వైద్య ఆరోగ్యం, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, జిల్లా పరిషత్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, విద్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వెనకబడిన తరగతులు, గిరిజన సంక్షేమం వసతి గృహాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమం అమలు, జిల్లాలో డయేరియా వ్యాధిబారిన పడిన వారి వివరాలు, జిల్లాలో డయేరియా వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మంచినీటి పరీక్షలు, తాగునీరు పైపులైన్ల తనిఖీ, లీకేజీలు, మరమ్మత్తుల పనులు, మంచినీరు ట్యాంకుల క్లోరినేషన్ ప్రక్రియ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పంచాయితీ, మున్సిపాలిటీలతో పాటు, అంగన్వాడి, వసతి గృహాలు, పాఠశాలలో డయేరియా వ్యాధి నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లాలో కొమానపల్లి, బెండపూడి, వేట్లపాలెం గ్రామాల్లో డయేరియా కేసులు నమోదయ్యాయని, ఈ ప్రాంతాల్లో డయేరియా వ్యాధి ప్రబలడాని కారణమైన అంశాలను, సేకరించిన తాగునీరు ఇతర నమూనాల వివరాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమం జిల్లాలో సక్రమంగా నిర్వహించేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా డయేరియా వ్యాధి ప్రబలకుండా కాచి చల్లార్చిన వేడి నీళ్లు తీసుకునేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. మరో దఫా అన్ని ప్రాంతాల్లో తాగునీరు పైపులైన్ల తనిఖీ చేసి లికేజీ, మరమత్తుల వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రాముఖ్యంగా జూలై 5 నాటికి ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు పరీక్షలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జూన్ 31 నాటికి అన్ని ఇనిస్టిట్యూషన్స్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల, జింక్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో మంచినీరు ట్యాంకుల క్లోరినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం స్టాప్ డయేరియా కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.నరసింహ నాయక్, డిఐవో డా.రత్న కుమార్, జేడీప్ సీఈవో ఎ.శ్రీరామచంద్ర మూర్తి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య, డీఈవో పి.రమేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం శ్రీనివాసు, డీపీవో కె భారతి సౌజన్య, జిల్లా పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డివి రమణ మూర్తి,ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, బీసీ సంక్షేమ అధికారి ఎం లల్లి, డీటీడబ్ల్యూవో ఎం.విజయశాంతి, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక రోడ్డు ప్రమాదం కేసులో తాము తీవ్ర గాయాలు పాలై సుమారు నెల రోజులకు పైగా ఆసుపత్రిలో ఉన్న సరే గొల్లప్రోలు ఎస్సై నిందితులకు సహకరిస్తూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ కు కాకినాడ జిల్లా కరప మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన మందాల తాతయ్య ఫిర్యాదు చేశారు. ఎస్పీ కార్యాలయం వద్ద మందాల తాతయ్య మాట్లాడుతూ గత ఏప్రిల్ 26వ తేదీన తాను తన భార్య లవ కుమారి తన కుమారుడు అఖిల్ మోటార్ సైకిల్ పై అన్నవరం వెళుతుండగా చేబ్రోలు సమీపంలోని ఆదర్శ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద వెనక నుండి కారు నెం. ఎపి 39 యుయు 5283 మారుతి హెడ్జ్ తమను ఢీ కొట్టి మరల చేబ్రోలు గ్రామానికి చెందిన చెందిన కోలా సత్తిబాబు ను (58 సంవత్సరాలు) ని ఢీ కొట్టగా అతను అక్కడ కక్కడే చనిపోయినాడన్నారు. తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయిన తమను కొంతమంది అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు అన్నారు. 2 రోజులు తరువాత గాని తమకు స్పృహ రాలేదని, తన 12 సంవత్సరాల కుమారుడికి శరీరము అంతా గాయాలు, తన భార్యకు చెయ్యి విరిగిపోయన్నారు. ఆమెకు ముఖ మునకు సర్జరి కూడ పడిందన్నారు. అయితే గొల్లప్రోలు ఎస్సై అప్పటినుండి కేసు నమోదు చేయకుండా నిందితులను కూడా అరెస్టు చేయలేదన్నారు. తాము వెళ్లి అడిగితే మీకు గాయాలే కదా అయినాయి మీ దిక్కున చోట చెప్పుకోండి అని నిందితులకు ఎస్ఐ కొమ్ము కాస్తూ తమను భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. గొల్లప్రోలు ఎస్.ఐ. బాలాజీ యాక్సిడెంట్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోకుండగ, కారు ఆసామీ దగ్గర లంచం తీసుకొని తమకు న్యాయం చేయకుండా తనను, తన భార్యను దుర్భాషలాడర న్నారు. మద్యం మత్తులో కారు నడిపి ఒకవ్యక్తి చనిపోవడానికి, తాము ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలు పాలవడానికి కారకుడైన వ్యక్తి మేద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**డా.మానికి రెడ్డి**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మాదకద్రవ్యాల బారిన పడి యువత బంగారు జీవితాలను నాశనం చేస్తుకుంటున్నారని మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త డా.మానికిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా డా.మానికి రెడ్డి యువతకు ఒక పత్రిక ప్రకటన ద్వారా ఒక సందేశం తెలిపారు.మాదక ద్రవ్యాల నిరోధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకుని వచ్చాయని అయితే దొంగ చాటుగా ఈ మాదక ద్రవ్యాలు రవాణా అవుతూ పట్టణాల్లోను,పల్లెల్లోనూ విరివిగా దొరుకుతున్నా యని డా.మానికిరెడ్డి పేర్కొన్నారు. మత్తుతో మైమరిపించే ఈమాదక ద్రవ్యాలను ఒకసారి అలవాటు పడితే జీవిత కాలం దానికి బానిస కావడం ఖాయం అన్నారు. పరువు, ప్రతిష్ట, డబ్బుతో పాటు చక్కటి ఆరోగ్యం కూడా నాశనం అవుతుందని అన్నారు. గుట్కా, పాన్ పరాగ్, సిగరెట్లు, గంజాయి, కొకైన్, మద్యం వంటి మత్తు పదార్థాలను వాడటం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ బారిన పడి అనేక మంది మృత్యువాత పడుతున్నార న్నారు. నగరాలకి పరిమితమైన ఈ మాదక ద్రవ్యాల వినియోగం పల్లెలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది అన్నారు. తల్లిదండ్రులు యుక్త వయస్సు వచ్చిన తమ పిల్లలు నడవడిక గమనిస్తూ ఉండాలని,మత్తు పదార్థాల బారిన పడకుండా వారిపై దృష్టి సారించాలని డా.మానికి రెడ్డి తెలిపారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ప్రముఖ క్యాపిటల్ హాస్పిటల్ వైద్యురాలు సలాది జ్యోతిర్మయి అన్నారు. థర్డ్ ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ కాకినాడ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్య వ్య తిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడవ ఏపీఎస్పీ బెటాలియన్ ఆవరణలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి డాక్టర్ జ్యోతిర్మయి ముఖ్య అతిగా విచ్చేసి ఎన్ సిసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూలన పై ప్రసంగించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వ నాశనం అవుతుందన్నారు. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలిపారు. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశా లలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. అనంతరం ప్లకార్డులు, బ్యానర్లుతో ఎపిఎస్పీ నుండి సర్పవరం జంక్షన్ మీదగా బోట్ క్లబ్ థర్డ్ గర్ల్స్ బెటాలియన్ వరకు థర్డ్ ఆంధ్రా, 9 ఆంధ్రా,18ఆంధ్రా ఎన్ సిసి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ సిసి 18 ఆంధ్రా అధికారి మేజర్ ఆసిఫ్, 3ఆంధ్రా బెటాలియన్ నుండి సుభేదర్ లక్ష్మణరావు, పిఐ స్టాఫ్, జిసిఐ తదితరులు పాల్గొన్నారు.

### పీడీఎస్‌యూ

# పోస్టర్స్ ఆవిష్కరణ



**మండపేట, విశ్వంవాయిస్ :** శాస్త్రీయ విద్యా సాధనకై, ప్రభుత్వ విద్యా పరిరక్షణకై నిరంతరం ఉద్య మిస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఈనెల 29న విజయవాడలో రాష్ట్ర స్థాయి నిర్వహించే జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పి.డి ఎస్.యు నాయకులు బి.సిద్ధూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండపేట పట్టణం వైష్ణవి ఐ.టీ.ఐ కళాశాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ ఆవిష్కరణ బుదవారం చేశారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ నాయకులు బి. సిద్ధూ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్ కార్యక్రమం రూపొందించి, విద్యార్థులను చైతన్యపరిచి ఉద్యమించేందుకు సన్నద్ధం చేస్తోందన్నారు. పీ డీ ఎస్ యూ తన సంస్థ నిర్మాణాన్ని మరింత పటిష్ట పరిచేందుకు జూన్ 29న విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపేట టౌన్ పీ.డీ.ఎస్.యూ నాయకులు బి. ప్రసన్న కుమార్, ఎల్.వి. లోవ రాజు, ఎస్.వి.వి.సతీష్, సీ.హెచ్.నాగేంద్ర, ఈ. సతీష్, జి.నాగ రాజు, వి. బాలాజీ , వి.ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా రంప ఎమ్మెల్యే

# మిరియాల శిరీషాదేవి విజయోత్సవ ర్యాలీ

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి దుశ్శాలువాతో ఘన సన్మానం**


**మువ్వా నేతృత్వంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు తమ్ముళ్లు**



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో కూటమి ప్రభంజనం సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. ఎన్డీయే కూటమి తరపున పోటీ చేసి చరిత్రను తిరగరాసి ఘన విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి రాష్ట్ర శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి రంపచోడవరం నియోజకవర్గంలో బుధవారం అడుగు పెట్టిన శుభ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 11 మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని అట్టహాసంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ నేతృత్వంలో ఎటపాక మండల తెలుగు తమ్ముళ్లు పాల్గొని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి ఘన స్వాగతం పలుకుతూ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, విజయ్ భాస్కర్ దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో ఎటపాక టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పసుపులేటి రాంబాబు, పెద్దినేని వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు, ముత్యం సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కారణాలు వద్దు

**పనులు పూర్తవ్వాలంతే.. ఎమ్మెల్యే వేగుళ్ళ హుకుం జారీ**



**మండపేట, విశ్వం వాయిస్ :** మండపేట టిడ్కో ఇళ్ల అభివృద్ధిపై కృత నిశ్చయంతో వున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి ముందే టిడ్కో ఇళ్ల పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే వేగుళ్ళ గడిచిన రోజుల్లో అక్కడ జరిగిన అభివృద్ధిపై సచివాలయ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో సచివాలయానికి అప్పగించిన 7 బ్లాక్ లను అభివృద్ధి బాధ్యత ఎంత వరకు నిర్వహించారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అయితే ఆశించిన స్థాయి ఫలితాలు కనిపించకపోవడంతో 20 రోజులే గడువిచ్చారు. జులై 15 లోగా జంగిల్ క్లియరెన్స్, శానిటేషన్, స్లాబ్ లీకేజి నిర్మూలనా పనులు తదితరవి అన్ని పూర్తి చేసి అందించాలని కోరారు. ఒక్కో సచివాలయం నుండి ఇద్దరు ఉద్యోగులు టిడ్కోపనులు పూర్తయ్యే వరకు ఇక్కడే వుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. జులై 15 కి పూర్తి కాకపోతే 16 న అడ్మిన్ లు అంతా ఇక్కడే నివాసం ఉండాలన్నారు. మీతో పాటు కమీషనర్, నేను సైతం ఇక్కడే ఉంటామన్నారు. తనకు కారణాలు చూపించకుండా పనులు మాత్రం పూర్తి చేయాలన్నారు. ఇందులో వెనకడుగు వేసేది లేదన్నారు. కాగా ఎమ్మెల్యే నిర్ణయానికి అధికారులు, ప్రజలు విస్తుపోయారు. అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు వేగుళ్ళ ఎంతకైనా వెనకాడరని, ఒకవేళ పనులు పూర్తి కాకపోతే నిజంగానే ఇక్కడ నివాసం వున్నా ఆశ్చర్య పొనక్కరలేదని పలువురు అనుకున్నారు. మొత్తానికి ఇచ్చిన మాట దిశగా బాధ్యత గా పని చేస్తున్నారని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు





**మండపేట, విశ్వం వాయిస్ :** మండపేట డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక సిబ్బంది నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందనీ ప్రిన్సిపల్ తెలిపారు. మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ ఉన్న అతిథి అధ్యాపక సిబ్బంది నియామకానికి అర్హులను ఆహ్వానస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి కే వీ.శ్రీనివాస రావు మీడియా కు బుదవారం తెలిపారు. సంబంధిత పి.జి కోర్స్ లలో 55% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎన్ఈ టి , ఎస్ యి టీ, పి హెచ్డి కలిగిన ఉన్న వారికి డిగ్రీ సబ్జెక్ట్ ను ఇంగ్లీష్ మీడియంలో బోధించిన అనుభవం ఉన్న వారికి నియామకాలలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. కామర్స్ -3, బోటనీ-1, పొలిటికల్ సైన్స్-1,హిస్టరీ-1,ఫీజికల్ ఎడ్యుకేషన్-1, తెలుగు-1లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు వారి దరఖాస్తులు జిరాక్స్ సర్టిఫికెట్స్ నేరుగా కళాశాల ఆఫీస్ లో ఈ నెల 29 తేదీ లోపు అందించాలన్నారు. అనంతరం డెమో లు నిర్వహించి ఖాళీలను భర్తీ చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

### జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

# ఊరు పేరు భైరవకోన

## ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జీ తెలుగు ఈ ఆదివారం మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు రాబోతోంది, ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రదర్శన కానుంది. 'ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు అయితే, ఈ ఇద్దరితో పాటు గీత (కావ్య థాపర్) కూడా ఆ ఊళ్ళోకి వస్తుంది. ఇంతకే, ఆ భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి ?, అక్కడ కనిపించే మనుషులు ఎవరు? గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే!. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైంది. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి.రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

### టిడిపి సీనియర్ నేత వర్ల రామయ్యకు

# గవర్నర్ పదవి ఇచ్చి గౌరవించాలి

## టిడిపి యువనేత మందర రాజేష్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజకీయాలపై మక్కువతో చేస్తున్న పోలీసు ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీలో అనేక హోదాలలో అనేక పదవులను అవలీలగా నిర్వహించిన వర్ల రామయ్య కు న్యాయవిద్యను కూడా పూర్తి చేసి ఉన్నందున ఎన్డీఏ కూటమి మిత్రపక్షంగా టిడిపి తో భర్తీ చేయనున్న గవర్నర్ పదవి మాదిగ ఐకాన్ గా పార్టీలో కొనసాగుతున్న వర్ల రామయ్య కు గవర్నర్ ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం కే పెదపూడి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు మంద రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో లోక్ భ స్పీకర్ ఎస్సీ లో మాల సామాజిక వర్గానికి ఇప్పించినందున తిరిగి మరలా ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వర్ల రామయ్య కు గవర్నర్ పదవి ఇప్పిస్తే ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగ కులానికి కూడా సమన్యాయం సామాజిక పరిగణలోకి తీసుకోవాలని మంద రాజేష్ తెలిపారు. గతంలో రామయ్యకు టిడిపి నుండి రాజ్యసభకు వెళ్లి అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిన నిరుత్సాహపడక తన మాటలతో తుటాలతో వైసిపి పార్టీని చీల్చి చెండాడిన రామయ్యను గవర్నర్ గా నియమించడం ద్వారా మాదిగ సామాజిక వర్గం మరింత ఉత్సాహంతో పార్టీకి అంకిత భావంతో సేవ చేసే అవకాశం ఇప్పించమని మాదిగ సామాజిక వర్గం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంద రాజేష్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

### ఎమ్మెల్యే వేగుళ్ళ

## పిలుపుకు స్పందన



**మండపేట విశ్వం వాయిస్:** టిడ్కో అపార్ట్మెంట్ లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు గానూ తన అభిమానులు, కూటమి శ్రేణులు మొక్కలు నాటాలంటూ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఇచ్చిన పిలుపుకు మండపేట నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మందపల్లి దొరబాబు, సుధారాణి దంపతులు స్పందించారు. కడియాపులంక నుండి పూలు, పండ్లు మొక్కలు తెచ్చి అపార్ట్మెంట్ ల వద్ద నాటారు. మామిడి, జామ, నిమ్మ, కరివేపాకు, మందారం, గులాబి తదితర రకాలను వేశారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు, దొరబాబు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దొరబాబు మాట్లాడుతూ అనుక్షణం ప్రజల కోసం పరితపించే నాయకుడు ఎమ్మెల్యే వేగుళ్ల అని కితాబిచ్చారు. ఆయన మాటే తమకు వేద వాక్కని, ఆయన ఇచ్చిన పిలుపు మేరకు పండ్లు, పూలు మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముమ్మిడివరపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్. ఎల్.ఎ.కి బర్త్ డే

## లింగోలు పండు విషెస్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

బుధవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు లింగోలు పండు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు కేకు కట్ చేయించి దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు జై జనసేన జై జై జనసేన అంటూ నినాదాలు చేసారు.

## రేషన్ షాపు డీలర్లతో సమావేశం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :**

వరారామచంద్రపురం మండలం లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రేషన్ డీలర్లకు ఈరోజు సమావేశం నిర్వహించి నిత్యవసర సరుకులు పంపిణీలో తూకాలలో తేడా రాకుండా రేషన్ పంపిణీ చేయడం మరియు మిడ్ డే మీల్స్ కు రేషన్ అందించడం మొదలగు విషయాలలో ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మండలం లోని రేషన్ డీలర్ల రెవెన్యూ సిబ్బంది డీలర్లతో పాటుగా, లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

### విద్యుత్ శాఖ కార్యాలయంలో సిఎం, డిప్యూటీ సిఎం

## చిత్రపటాలు అందజేత

**చిత్రపటాలు అందజేసిన టిడిపి నాయకులు పాటి.చలపతిరావు**



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో సిఎం , డిప్యూటీ సిఎం ఇరువురు ఫొటోలను ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో బుధవారం రాష్ట్ర సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఇంచార్జి ఏఈ రాజ్ కపూర్ కు టిడిపి సీనియర్ నాయకులు పాటి.చలపతిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, ఎటపాక మండల మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, సీనియర్ నాయకులు బొల్లా పుల్లయ్య, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, దుద్దుకూరు రాము కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే విజయోత్సవ

# జనప్రదర్శన విజయవంతం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయోత్సవం ... జనజాతరోత్సవం... ఎల్లెడలా ప్రజా ఆశీస్సులు, దీవెనలు, మంగళహారతులు, గజమాలతో భారీ ఎత్తున ఘనస్వాగతం... వెన్నంటి తండోపతండాలుగా నడిచిన నియోజకవర్గం ప్రజానీకం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు ఊపిరి సలపనీయలేదు. దివంగత నేత వరుపుల రాజా రాజకీయ ఆశయ సారధి, అయిన సతీమణి వరుపుల సత్యప్రభ బుధవారం తన విజయోత్సవ ర్యాలీని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అమరావతి నుంచి నేరుగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం యర్రవరం నకు మధ్యాహ్నం 2 గంటల సమయానికి ఆమె చేరుకున్నారు. అక్కడ నుంచి ఆమె విజయోత్సవ ర్యాలీ భారీ జనసందోహం మధ్య ప్రారంభమై ఏలేశ్వరం, లింగంపర్తి, భద్రవరం, చినశంకర్లపూడి, పెదశంకర్ల పూడి, లంపకలోవ. ఉత్తరకంచి, ఒమ్మంగి, రాచపల్లి గ్రామాల మీదుగా ర్యాలీగా తిరిగి ఎమ్మెల్యే స్వగ్రామం ప్రత్తిపాడుకు చేరుకొంది. మార్గం మధ్యలో ఆమెకు గ్రామగ్రామాన ఘన స్వాగతం పలికారు. ఆమెకు ప్రొక్లెన్ సహాయంతో భారీ గజమాలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. తన విజయోత్సవ ర్యాలీలో మార్గం మధ్య మధ్యలో వీలైనన్ని దేవీ దేవతల ఆలయాలను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆమె వెంట సీనియర్ నాయకులు పర్వత సురేష్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వరుపుల తమ్మయ్యబాబు, మీసాల రాజు తదితర ప్రముఖులు అందరూ అనుసరించారు. చిన్న చిన్న వాన చినుకులు పడుతున్నా సరే చెదిరిపోకుండా జనం ఎమ్మెల్యే సత్యప్రభ వెన్నంటి ఉన్నారు. విజయోత్సవ ర్యాలీలో తనకు ఎదురొచ్చి పూల గుత్తులు, పూల మాలలు, అభినందనలు, శుభాకాంక్షలతో ముంచెత్తిన అందరికీ సత్యప్రభ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అందరికి చేతులూపి అభివాదాలు తెలియ జేశారు. విజయోత్సవ ర్యాలీలో భాగస్వాములైన ప్రతి తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరికీ ప్రత్తిపాడులో ఎమ్మెల్యే స్వగృహం వద్ద అతి భారీ స్థాయిలో భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు నారాయణరెడ్డి

## ఘనంగా సంస్మరణ సభ



మండపేట విశ్వం వాయిస్ :- పేద బడుగులకు అండగా వుండే న్యాయవాది కే అర్ సి నారాయణరెడ్డి సేవలు చిర స్థాయి లో చరిత్ర లో నిలుస్తాయని జన విజ్ఞాన వేదిక అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ చల్లా రవికుమార్ పేర్కొన్నారు. మండపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో బుదవారం దివంగత న్యాయవాది కుసుమ రాజా చంద్రశేఖర్ నారాయణరెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. మండపేట ఏరియా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ విభాగం అధ్యక్షులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పేద ప్రజల న్యాయవాదిగా నారాయణరెడ్డి సేవలందించారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి ధూళి జయరాజు మాట్లాడుతూ అనేక మంది పేద ప్రజలకు న్యాయ సహాయం అందించి ,పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చిన నారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయమన్నారు. సిఐటియు కార్మిక సంఘం జిల్లా కోశాధికారి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల సమస్యల పట్ల ,అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో నారాయణరెడ్డి దీర్ఘ దృష్టి అనిర్వచనీయమని అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ నారాయణరెడ్డి ప్రజా సమస్యల పట్ల న్యాయవాదిగా వ్యవహరించిన తీరు సదా అభినందనీయమన్నారు. తొలుత హిందూ పురోహితులు, క్రైస్తవ పాస్టర్లు ,ముస్లిం ఇమాములు ఆధ్వర్యంలో నారాయణరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సర్వమత ప్రార్థనలు జరిగాయి. డాక్టర్ గంపల సత్యప్రసాద్, చంద్రు సోమరాజు, వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో సమసమాజ ఉద్యమ వారసుడు కేఆర్సి నారాయణరెడ్డి పుస్తకావిష్కరణ జరిగింది. పలువురు వక్తలు ప్రజాసంఘాల నాయకులు సందేశాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు ద్వారంపూడి సుబ్బారెడ్డి, బొబ్బా శ్రీనివాస్, విశ్రాంత జిల్లా ప్రధాన న్యాయమూర్తి కావూరి జయ కుమార్, ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నపల్లి సత్యనారాయణ, అనపర్తి బార్ సభ్యులు పినిపే వెంకట రామకృష్ణ, సాంస్కృతిక కళావేదిక వ్యవస్థాపకులు పలివెల లోవరాజు, రామచంద్రపురం బార్ సభ్యులు వి. గోపాల్ ,ఆంధ్ర యూనివర్సిటీ విద్యావంతుల వేదిక సభ్యులు డి .సత్య కుమార్, జి. వెంకటేశ్వరరావు, నాగరాజు ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ రావుల పవన్ కుమార్ ,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరి దొరకయ్య ,యోగాచార్య బి. మణికుమార్ న్యాయవాదులు సలాది వీర వెంకట సత్యనారాయణ, విత్తనాల వీర వెంకట సత్యనారాయణ, ఆదిమూలం అబ్బులు నాయుడు, మాతా మహేశ్వరరావు, సూర్య నారాయణ శాస్త్రి ,ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెదేపా నాయకుడు

## పెదపూడి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్న వరం నియోజకవర్గం అంబాపేట మండలం కే. పెద పూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు పుల్లేటికుర్రు గ్రామంలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య స్వగృహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా వక్కలంక బుల్లియ్య పెదపూడి శ్రీనివాసరావును పూలమా లలతో దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బుల్లియ్య మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు చేపట్టాలని శ్రీనివాసును ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో కొల్లి బాలరాజు, యు. పరంజ్యోతి, మంద రాజేష్ తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గొల్లబాబుకు కొన అభినందనలు



**మండపేట, విశ్వం వాయిస్ :** మండపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గా ఎంపికైన కాళ్ళకూరి గొల్లబాబు ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొన సత్యనారాయణ అభినందించారు. బుదవారం గొల్ల బాబు జన్మదినం కావడం తో ఆయనకు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జి వల్లభనేని రవీంద్రబాబు, మండపేట అర్బన్ అధ్యక్షుడు మద్దుల సుబ్బారావు,యువమోర్చా ఐ టి సెల్ కన్వీనర్ నాళం ఫణిప్రకాష్, మండపేట అర్బన్ కార్యవర్గసభ్యులు కిషోర్ తదితరులు కాళ్ళకూరి గొల్లబాబుకు అభినందనలు తెలిపారు. ఆయనకు దుశ్శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## అభిమానులు, కూటమి శ్రేణులు స్పందించాలి



### ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపు

**మండపేట, విశ్వం వాయిస్ :** టిడ్కో సముదాయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతానన్న తన ఆశయానికి అధికారులతో పాటు తన అభిమానులు, కూటమి శ్రేణులు, పట్టణ ప్రజలు సహకరించాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రతి బ్లాక్ వద్ద కావాల్సినంత ఖాళీ స్థలం వుందన్నారు. మొన్నటి వరకు ఇవి అడవిని తలపించేలా వుండగా వాటన్నింటినీ శుభ్రం చేయించమన్నారు. ఈ స్థలాల్లో పూలు, పండ్ల మొక్కలతో పాటు ఆకు కూరలు, కూరగాయలు వంటివి పండించుకుంటే అటూ అపార్ట్మెంట్ వాసులకు కూరగాయలు లభించడంతో పాటు వీటి కారణంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు, మొక్కులు ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.

### రఘుదేవపురంలో ఫ్యామిలీ

## ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘు దేవపురం పి హెచ్ సి లో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కలిగించి ప్రభుత్వం పేదవారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కల్పిస్తున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తెలియజేశారు వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్పి లీజి, ఏ ఎన్ ఎం అమృత, వరలక్ష్మి, ఆశాలు దుర్గ, కుమారి, షర్మిల తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### సింగవరంలో ఫ్యామిలీ

## ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం పి హెచ్ సిలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. మండలంలో తరచుగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తున్నారు. ఈ క్రమంలో సింగవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. వాతావరణ మార్పుల వలన వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు . వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య, ఏఎన్ఎం అరుణ, ఆశాలు దేవి, స్వరాజ్యం, విజయ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదవారికి సీలింగ్, బినామి

## భూములు పంచి పెట్టాలి

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల**



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు విలేకరులతో మాట్లాడారు. రాజానగరం నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కొన్ని సీలింగ్ భూములు కు దొంగ పాస్ బుక్కులు దొంగ పట్టాలు ఇచ్చి మోసం చేశారని వాటిని రద్దుచేసి అర్హులైన పేదలందరికీ రాజనగరం నియోజకవర్గంలో సీలింగు, బినామీ భూములు పంచి పెట్టాలని ప్రభుత్వ అధికారులను రాజకీయ నాయకులను కోరుతున్నానన్నారు. ఒకవేళ ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున సీలింగ్ భూములను స్వాధీనం చేసుకుని పేదవారికి పంచుతామని తెలియజేశారు.

## ఎమ్మెల్యే వేగుళ్లను కలిసిన రేషన్ డీలర్స్



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఎన్నిక బుధవారం జరిగింది. అధ్యక్షుడిగా బడబళ్ల అప్పలస్వామి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా నల్లమిల్లి హరికృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పడాల సత్తిరెడ్డి, కత్తుల అప్పారావు, కోట త్రినాధ రావు, కాళ్ల సూర్యప్రకాశరావు, మోరంపూడి సత్యనారాయణ, చౌటుపల్లి వెంకటేశ్వరరావు, కలిమిరెడ్డి శారద వీరబాబు, చిన్నం పుల్లేశ్వరరావు, కంచి నాగన్న, గుడిమెట్ల భాస్కర్ రెడ్డి ఎన్నికైనట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. వీరంతా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుని కలిసి అభినందనలు తెలిపారు.



ప్రణిత సుభాష్ కెరీర్‌లో పెద్ద సినిమాలతో హిట్స్ అందుకోకపోయినా, ఆమె తన ప్రత్యేకమైన స్టైల్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన అందంతో పాటు, అమాయకత్వమైన చూపులతో ఆమె తన పాత్రలకు అనువుగా ఉండేలా నటించింది. మీడియం రేంజ్ హీరోలకు జోడిగా మాత్రమే కాకుండా పెద్ద హీరోల సరసన సెకండ్ హీరోయిన్ గా కూడా ప్రణిత సుభాష్ నటించింది. తన పెళ్లి తరువాత సినిమాలకు కొంత దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ప్రణిత సుభాష్ చాలా యాక్టివ్ గా ఉంది. ప్రతిరోజూ కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ, తన ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది. తల్లి అయిన తర్వాత కూడా ఆమె గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదు. యూత్ ఫుల్ లుక్స్ తో ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది. ఒక విధంగా ఆమె వయసు మరింత తగ్గుతుందని కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే కుర్రాళ్ళు షాక్ అవ్వాల్సిందే. అమ్మడు

## క్యూట్ హీరోయిన్ బికినీ కిక్కు

స్విమ్మింగ్ పూల్ లో అలా సరదాగా బికినీలో దర్శనమిచ్చింది. బ్లాక్ బికినీ లో గాగుల్స్ పెట్టుకొని అమ్మడు గతంలో ఎప్పుడు లేనంత వయ్యారంగా పోజ్ ఇచ్చింది. ప్రణిత తన ఎద అందాలను హైలైట్ చేస్తూ మరింత గ్లామర్ గా కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె ఇచ్చిన పోజ్ కూడా కుర్రాళ్ళ మతి పోగొట్టేలా ఉంది. స్టైలిష్ గా మరియు గ్లామర్ గా ప్రణిత ఈ ఫోటోలలో కనిపించింది. తక్కువ మేకప్ తో అయినా కూడా, ప్రణిత తన క్లివేజ్ అందాలను హైలైట్ చేస్తూ, నెటిజన్లను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ, తన ఫాలోవర్స్ ను మరింత ఆకర్షిస్తుంది. పలు డిఫరెంట్ సినిమాలలో నటించి, తన టాలెంట్ ను ప్రదర్శించింది. ప్రస్తుతం ప్రణిత కన్నడ మరియు మలయాళంలో కొన్ని సినిమాలు చేస్తోంది. 2010లో 'బావ' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమయిన ప్రణిత, ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. తన పెళ్లి తరువాత, ప్రణిత తన పాత్రలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేస్తోంది. ఈ మధ్య కాలంలో, ప్రణిత తన గ్లామర్ తో సోషల్ మీడియాలో హీటెక్కిస్తూ, ఫ్యాన్స్ ను ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ చేస్తోంది.

## జాన్వీ అందాల మెరుపులు



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది. కమర్షియల్ హీరోయిన్‌గా నటించడంతో పాటు, లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా ఈ అమ్మడు చేసింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం టాలీవుడ్ లో ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమా ను చేస్తుంది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా రెండు పార్ట్‌ల్లో రాబోతుంది. ఆ రెండు పార్ట్‌ల్లో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తూ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మరో వైపు రామ్ చరణ్ కి కూడా జోడీగా ఈ అమ్మడు నటించేందుకు రెడీ అవుతుంది. ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు దర్శకత్వం లో ఈ సినిమా రూపొందుతుంది. మొదటి సినిమా ఉప్పెనతో కృతి శెట్టికి స్టార్ ఇమేజ్ ను తెచ్చి పెట్టిన బుచ్చి బాబు కచ్చితంగా జాన్వీ కపూర్ ను ప్రేక్షకులు కోరుకునే విధంగా అందంగా చూపించడం ఖాయం. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ సందడి కొనసాగుతూనే ఉంది. అందాల ఆరబోత ఫోటోలతో నెటిజన్స్ ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ మరోసారి క్లీవేజ్ షో అందాలతో మతి పోగొడుతోంది. నడుము అందాలను చూపిస్తూ, కసిగా చూస్తున్న జాన్వీ కపూర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అతిలోక సుందరి శ్రీదేవి కి అసలైన వారసురాలు జాన్వీ కపూర్ అంటూ ఫ్యాన్స్ ఈ ఫోటోలను చూస్తూ తెగ మురిసిపోతున్నారు.

## ఖర్చులో అస్సలు తగ్గని వరుణ్ తేజ్ మట్కా



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మాట్కా' సినిమాతో ఈసారి ఎలాగైనా సాలీడ్ హిట్ అందుకోవాలని అనుకుంటున్నాడు. 'మాట్కా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న భారీ చిత్రాల్లో ఒకటి. వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమా విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌ను ప్రేక్షకులకు అందించేందుకు భారీగా ఖర్చు చేస్తున్నారు. పాత కాలం వైజాగ్‌ను ప్రతిబింబించేలా రూపొందించిన సెట్లు, సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. సినిమా మేకింగ్ వీడియోలు, ప్రీ-ప్రొడక్షన్ మరియు గ్రాండ్-స్కేల్ షూటింగ్‌ను చూపిస్తూ, అందులో వరుణ్ తేజ్ గ్లింప్సెస్ కూడా ఉన్నాయి. ఇండస్ట్రీలో అయితే మట్కా సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ప్రస్తుతం మూడవ షెడ్యూల్ లో ఉంది, ఇది 35 రోజుల లాంగ్ షెడ్యూల్. ఈ షెడ్యూల్‌కి ఏకంగా 15 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఈ భారీ బడ్జెట్‌తో రామోజీ ఫిల్మ్ సిటీలో పాత కాలం వైజాగ్ సెట్లు నిర్మిస్తున్నారు, వీటిని 70ల మరియు 80ల దశకాల కాలానికి అనుగుణంగా రూపొందించారు. వరుణ్ తేజ్ తన విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాడు. ఇక ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతోంది. కథానాయకుడిగా గతంలో ఎప్పుడు లేనంత కొత్తగా మెప్పిస్తారని తెలుస్తోంది.

క్రీడా వాయిస్

## గెలవాలంటే చెమటోడ్చాల్సిందే..!



టి20 ప్రపంచకప్-2024 ఓటమి ఎరుగని టీమిండియా రేపు డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో పోటీపడనుంది. లీగ్‌లో మూడు మ్యాచుల్లో, సూపర్8లో మరో మూడు మ్యాచుల్లో టీమిండియా సునాయాసంగా విజయాలను నమోదు చేసుకుంది. లీగ్‌లో పాకిస్తాన్‌పై మినహాఈ టోర్నమెంట్‌లో అప్రతిహాత విజయాలతో దూసుకెళ్తున్న టీమిండియా.. అదే జోరును సెమీస్‌లోనూ చూపాల్సి ఉంది.

**వర్షంతో మ్యాచ్ రద్దయితే :** భారత్-ఇంగ్లండ్ సెమీఫైనల్ మ్యాచ్‌కు వరుణ గండం పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మ్యాచ్ జరిగే సమయానికి 88 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో నేటి మ్యాచ్ రద్దైతే పరిస్థితి ఏంటనే ప్రశ్న అభిమానుల్లో నెలకొలింది. షెడ్యూల్ ప్రకారం భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగే రెండో సెమీఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే లేదు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే (ఒక్క బంతి కూడా పడకుండా) సూపర్-8 దశలో గ్రూప్ (గ్రూప్-1) టాపర్‌గా ఉన్న కారణంగా టీమిండియా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ భారత్-ఇంగ్లండ్ సెమీస్ మ్యాచ్‌కు వర్షం కారణంగా పాక్షికంగా అంతరాయం కలిగితే.. ఫలితం తేలేందుకు 250 నిమిషాల అదనపు సమయం ఉంటుంది. ఇక్కడ కూడా ఫలితం తేలకపోతే డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఫలితాన్ని నిర్ధారిస్తారు.

**తొలి సెమీఫైనల్‌కు రిజర్వ్ డే :** మరోవైపు దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ట్రినిడాడ్ వేదికగా ఉదయం జరిగే తొలి సెమీఫైనల్ మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉండటంతో వర్షంతో మ్యాచ్ రద్దయినా మరుసటి రోజు మ్యాచ్ జరగనుంది.

జట్లు(అంచనా)..

ఇండియా : రోహిత్(కెప్టెన్), కోహ్లి, పంత్(వికెట్ కీపర్), సూర్యకుమార్, దూబే, హార్దిక్, అక్షర్, జడేజా, బుమ్రా, అర్ష్‌దీప్, కుల్దీప్.

ఇంగ్లండ్ : బట్లర్(కెప్టెన్, వికెట్ కీపర్), సాల్ట్, బెయిర్‌స్టో, బ్రూక్, మొయిన్ అలీ, లివింగ్‌స్టోన్, సామ్ కర్రన్, జోర్డాన్, ఆర్చర్, ఆదిల్ రషీద్, టోప్లే.

## 2వ ర్యాంక్‌కు సూర్యకుమార్



టి20 బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ తొలిసారి తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. టి20 ప్రపంచకప్‌లో భారత్‌పై అర్ధశతకంతో మెరిసిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ తొలిసారి సూర్యకుమార్ యాదవ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి ఎగబాకాడు. దీంతో దాదాపు ఏడు నెలల నుంచి ఐసిసి టి20 ర్యాంకుల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్న సూర్యకుమార్ యాదవ్‌ను హెడ్ వెనక్కి నెట్టాడు. వీరిద్దరికి కేవలం 2 పాయింట్లు మాత్రమే వ్యత్యాసం ఉండటం గమనార్హం. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ 844 పాయింట్లతో తొలి స్థానంలో ఉండగా.. సూర్యకుమార్ యాదవ్ 842 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. వీరిద్దరి తర్వాత ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్(816), బాబర్ అజామ్(755), మహమ్మద్ రిజ్వాన్(746) టాప్-5లో చోటు దక్కించుకున్నారు. ఆసీస్‌పై 41బంతుల్లోనే 92పరుగులు కొట్టిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. రోహిత్(527) 13స్థానాలను ఎగబాకి 38వ ర్యాంకులో నిలిచాడు.

అక్షర్ పటేల్‌కు 8వ స్థానం

ఐసిసి టి20 బౌలర్ల జాబితాలో భారత్ తరఫున అక్షర్ పటేల్ ఒక్కడే టాప్-10లో ఉన్నాడు. ప్రస్తుతం అతడు 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. టి20 ప్రపంచకప్‌లో ఆడిన మ్యాచుల్లో అద్భుత ప్రదర్శన చేసిన కుల్దీప్ యాదవ్(641) ఏకంగా 20 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్‌కు చేరాడు. టి20 ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ (621) 17వ స్థానంలో నిలిచాడు. ఇక స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఏకంగా 44 స్థానాలను మెరుగుపర్చుకొని 589రేటింగ్ పాయింట్లతో 24వ ర్యాంకులో కొనసాగుతున్నాడు.

## హర్మన్‌ప్రీత్‌కు పగ్గాలు



నాల్గోసారి ఒలింపిక్స్‌లో ఆడనున్న శ్రీజేశ్, మన్‌ప్రీత్

పారిస్ ఒలింపిక్స్‌కు జట్టును ప్రకటించిన హాకీ ఇండియా

బెంగళూరు: పారిస్ ఒలింపిక్స్‌కు హాకీ ఇండియా(హెచ్ఐ) పురుషుల జట్టును ప్రకటించింది. 19మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేయగా.. కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్ వ్యవహరించనున్నాడు. సీనియర్ ఆటగాళ్లు పిఆర్ శ్రీజేష్, మన్‌ప్రీత్‌సింగ్‌లతో పాటు పలువురు స్టార్ ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. గోల్ కీపర్ శ్రీజేష్, మిడ్‌ఫీల్డర్ మన్‌ప్రీత్‌లకు ఇది నాలుగో ఒలింపిక్స్ కావడం విశేషం. ఇక రిజర్వ్ ఆటగాళ్లుగా నీలకంఠ శర్మ, జుగ్రాజ్ సింగ్, కృష్ణన్ బహదూర్‌లను ఎంపికయ్యారు. విశ్వక్రీడలకు భారత బృందం ఎంపికపై భారీ కసరత్తు చేశామని హెడ్‌కోచ్ క్రెగ్ ఫల్టన్ తెలిపాడు. 'పారిస్ ఒలింపిక్స్ కోసం టీమిండియా స్క్వాడ్ ఎంపిక కోసం చాలా కష్టపడ్డాం. చాలామంది నైపుణ్యంగల ఆటగాళ్లే కావడమే ఇందుకు కారణం. స్క్వాడ్‌లోకి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ అత్యుత్తమ ఆట ఆడుతారనే నమ్మకం నాకుంది' అని క్రెగ్ తెలిపాడు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత పురుషుల జట్టు కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. జూలైలో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్‌ప్రీత్ బృందం పసిడి పతకమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది.

గోల్ కీపర్ : శ్రీజేష్ పరట్టు రవీంద్రన్.

డిఫెండర్లు : జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రొహిదాస్, హర్మన్‌ప్రీత్ సింగ్(కెప్టెన్), సుమిత్, సంజరు.

మిడ్‌ఫీల్డర్లు : రాజ్‌కుమార్ పాల్, శంషేర్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్.

ఫార్వర్డ్స్ : అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యారు, మన్‌దీప్ సింగ్, గుర్జంట్ సింగ్.

రిజర్వు: నీలకంఠ శర్మ, జుగ్రాజ్ సింగ్, కృష్ణన్ బహదూర్ పాఠక్.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com